APTEL/26/A4813



# శ్రీ వార్త

జాతీయ తెలుగు దినపత్రిక

కొత్త ఆలోచన.. కొత్త వార్త




సంపుటి : 01 సంచిక :52 ఎడిటర్.: కూరేటి సతీష్ పేజిలు : 08, వెల రూ. 2రూ/ ఆదివారం - 30 - ఆగష్టు - 2026

Published From : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad

## రూ.22,000 కోట్ల అప్పు.. అయినా తగ్గను, మళ్లీ పైకి లేస్తా: సుభాష్ చంద్ర



రుణదాతలకు 99.97 శాతం కోత విధిస్తూ ఎన్‌సీఎల్‌టీ తీర్పు

రూ.22,006 కోట్ల అప్పులకు కేవలం రూ.6.5 కోట్లు చెల్లింపు

స్విట్జర్లాండ్‌లో కొత్త పని చేసి మళ్లీ సంపాదిస్తానన్న సుభాష్ చంద్ర

## ప్రతి ఒక్కరికీ సంపూర్ణ ఆరోగ్యం.. రాష్ట్రవ్యాప్తంగా 'సంజీవని' అమలు

### అల్లూరి జిల్లాలో ఆరోగ్య రథాలను ప్రారంభించిన సీఎం చంద్రబాబు

- ★ రాష్ట్రవ్యాప్తంగా 'సంజీవని' కార్యక్రమం అమలుకు నిర్ణయం
- ★ మారుమూల ప్రాంతాల్లో కనెక్టివిటీ కోసం సెల్ టవర్ల ఏర్పాటు
- ★ ప్రతి కుటుంబానికి నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యమన్న సీఎం



అమరావతి: రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ఒక పటిష్ఠమైన వ్యవస్థను తీర్చిదిద్దుతున్నామని ఏపీ సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఇందులో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో 'సంజీవని' కార్యక్రమాన్ని ప్రారంభించారు. నేడు అరకులోయ మండలం గన్నెలలో ఆయన పర్యటించి, పలు 'ఆరోగ్య రథాల'ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా మారుమూల ప్రాంతాల్లోని ప్రజల ముంగిటకే నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి మిగతా 2 లో

## తెలుగు భాష, లిపిని భావితరాలకు సజీవంగా అందించాలి

- డిజిటల్ యుగంలో పిల్లలకు తెలుగు రాయడం నేర్పించాలని సూచన
- తెలుగు నేర్పించే 'కూల్‌ఫబెట్స్' యాప్ రూపకర్తలను ప్రత్యేకంగా అభినందించిన సీఎం
- ఏఐ టెక్నాలజీతో చేతిరాతను మెరుగుపరిచేలా యాప్ రూపకల్పనపై హర్షం



అమరావతి: 'దేశ భాషలందు తెలుగు లెస్స' అని శ్రీకృష్ణదేవరాయలు కీర్తించిన మన తెలుగు భాష గొప్పదనాన్ని భావితరాలకు సజీవంగా అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి మిగతా 2 లో

## వరద నీటిపై స్పష్టత ఉండాలి బలమైన వాదనలు వినిపించండి

### ఉమ్మడి ఏపీకిచ్చిన 811 టీఎంసీలపైనే ప్రధాన దృష్టి

- ★ కృష్ణా ట్రైబ్యునల్ ఎదుట మన అవసరాలు చెప్పండి
- ★ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం
- ★ అంతర్రాష్ట్ర జల వివాదాలు, సుప్రీంకోర్టులో కేసులపై చర్చ



హైదరాబాద్: వరద నీటిపై కూడా స్పష్టత ఉండాలని, కృష్ణాపై ఉన్న మూడు ప్రాజెక్టులు నిండి పైనుంచి ప్రవహించినపుడే వరద నీరని, అయితే వరద నీటిమీద ఆధారపడి చేపట్టిన ప్రాజెక్టులకు వరద రాకుండానే నీటిని తీసుకోవడాన్ని ప్రస్తావించినట్లు తెలిసింది. మల్యాల, ముచ్చుమర్రి నుంచి ఆంధ్రప్రదేశ్ నీటిని తీసుకోవడంవల్ల విద్యుదుత్పత్తిపై ప్రభావం పడుతుందని, వరద లేకుండానే ఆంధ్రప్రదేశ్ మళ్లించినపుడు మిగతా 2 లో

## గత ప్రభుత్వానికి నరకడం తప్ప నాటే ఆలోచనే రాలేదు: ఏపీ గ్రీన్ కమిటీ ఛైర్మన్ నాగబాబు



తమది నాటే సంస్కృతే కానీ, నరికేది కాదని స్పష్టం

మంగళగిరి అరణ్యారామంలో రావి-వేప మొక్కలు నాటిన నాగబాబు దంపతులు

హరితాంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యమని పిలుపు

రూ.24 కోట్లతో నిర్మించనున్న అరణ్యారామం భవన డిజైన్ల పరిశీలన

అమరావతి: ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన జనసేన

## సర్ పై ఎన్నికల సంఘానికి రేవంత్ రెడ్డి లేఖ

### తుది ఓటర్ల జాబితా గడువునూ పెంచాలి

- ఎస్ఐఆర్‌పై అభ్యంతరాలు, క్లెయిమ్‌ల గడువులు పొడిగించాలి
- ఓటర్లు నోటీసులకు స్పందించేందుకు ఓటర్లకు సమయం ఇవ్వాలి
- ఓటర్ల జాబితాలో అర్హుల ఓట్లు తొలగిపోకుండా చూడాల్సిన అవకాశం ఉంది



హైదరాబాద్: సర్ ప్రక్రియపై కేంద్రఎన్నికల సంఘానికి సీఎం రేవంత్ రెడ్డి ( శనివారం) లేఖ రాశారు. ఎస్ఐఆర్‌పై అభ్యంతరాలు, మిగతా 2 లో

## ఏ క్షణంలోనైనా బద్దలవ్వొచ్చు.. నేపాల్‌కు చైనా మరోసారి హెచ్చరిక



నేపాల్-టిబెట్ సరిహద్దులో కృత్రిమంగా ఏర్పడిన సరస్సుపై చైనా హెచ్చరిక

హిమనీనదం కూలడంతో ఏర్పడిన సహజ ఆనకట్టతో మరో ప్రమాద ఘంటికలు

సరస్సు నీటిమట్టం తగ్గడంతో తాత్కాలికంగా తగ్గిన తక్షణ ముప్పు

ఇప్పటికే వందల మంది మృతి, వెయ్యికి పైగా గల్లంతు.. కొనసాగుతున్న సహాయక చర్యలు

డ్రోన్లు, శాటిలైట్లతో పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తున్న అధికారులు




## తెలంగాణలో సెప్టెంబర్ 8, 9 తేదీల్లో టీచర్లకు ప్రత్యేక టెట్

ఇన్-సర్వీస్ టీచర్లకు టెట్ షెడ్యూల్ విడుదల

సెప్టెంబర్ 8, 9 తేదీల్లో ఆన్‌లైన్ పరీక్షలు

మొత్తం 24,983 మంది అభ్యర్థులు హాజరు

## తెలంగాణలో అంగన్‌వాడీ ఉద్యోగాల జాతర.. ఇంటర్ అర్హతతో 15,982 పోస్టుల భర్తీ

### సెప్టెంబర్ నాటికి నియామకాలు పూర్తి చేయాలని ప్రభుత్వ ఆదేశం

- ఇంటర్ పాసైన వారు అర్హులు, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థుల ఎంపిక
- ఎంపికలో ఇంటర్ మార్కులకు 70 శాతం వెయిటేజీ
- రెండు జోన్ల పరిధిలో టీచర్లు, ఆయాల పోస్టుల భర్తీ



హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని నిరుద్యోగులకు శుభవార్త చెప్పింది. రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న భారీ సంఖ్యలో పోస్టులను భర్తీ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు మొత్తం 15,982 పోస్టులను సెప్టెంబర్ నెలలోగా భర్తీ చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. మిగతా 2 లో



## బంగాళాఖాతంలో మరో అల్పపీడనం.. తెలుగు రాష్ట్రాలకు వర్ష సూచన

మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ

సెప్టెంబర్ 2 వరకు వర్షాల తీవ్రత కొనసాగే అవకాశం ఉందని వెల్లడి

లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక

## పదోసారి సవాల్ చేస్తున్నా.. డేట్-టైమ్-ప్లేస్ ఫిక్స్ చెయ్ జగన్..

### ఏపీపీఎస్సీ, డీఎస్సీకి తేడా తెలియని అజ్ఞాని జగన్

చర్చకు నేను రెడీ

- సార్వత్రిక ఎన్నికల కన్నా 2 శాతం ఎక్కువ ఓట్లతో స్థానిక ఎన్నికల్లో గెలుస్తామన్న ధీమా
- జగన్ తప్పుడు పనుల వల్లే వైసీపీ నేతలు జైళ్లకు వెళుతున్నారని ఆరోపణ
- మరో మూడుసార్లు గెలిస్తేనే రాష్ట్రం గాడిన పడుతుందని వ్యాఖ్య



అమరావతి: "జగన్.. నీకు పదోసారి సవాల్ విసురుతున్నా. డేట్, టైమ్, ప్లేస్ ఫిక్స్ చెయ్. పులివెందులకు రమ్మన్నా వస్తా, తాడేపల్లిలోని నీ కొంపకు రమ్మన్నా వస్తా. చర్చకు నేను సిద్ధం, నువ్వు సిద్ధమా? మిగతా 2 లో

# నీట్ - పీజీ పరీక్షకు పగడ్బందీ ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ పి రాజాబాబు ఆదేశం



ప్రకాశం జిల్లా ఆగస్టు 29 : ఈనెల 30వ తేదీన జరిగే నీట్ – పీజీ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీ.పి.రాజాబాబు ఆదేశించారు. శనివారం ఆయన అధ్యక్షతన పరీక్షల నిర్వహణపై ప్రకాశం భవనంలో సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు ఆన్లైన్ విధానంలో జరిగే ఈ పరీక్షకు మొత్తం 434 మంది హాజరుకానున్నారు. దీనికోసం వల్లూరులోని రైజ్ కృష్ణసాయి కాలేజీ, మామిడిపాలెం జంక్షన్ సమీపంలోని నేషనల్ కౌన్సిల్ ఫర్ ది చర్చ్ సోషల్ యాక్షన్ ఇండియా, ఒంగోలు నగరంలోని బ్రిలియంట్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ సంస్థలను పరీక్ష కేంద్రాలుగా ఎంపిక చేశారు. ఈ దృష్ట్యా పరీక్షల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని అధికారులకు కలెక్టర్ స్పష్టం చేశారు. నిబంధనల మేరకు పోలీసు బందోబస్తు, అభ్యర్థుల కోసం బస్సుల రాకపోకలు, నిరంతరాయ విద్యుత్ సరఫరా, పారిశుద్ధ్యము, త్రాగునీరు, వైద్య శిబిరం, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. పరీక్ష కేంద్రాలకు సమీపంలోని ఇంటర్నెట్, జిరాక్స్ సెంటర్లను మూసివేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ పివి రమణ, ఆర్డిఓ చంద్రశేఖర్ నాయుడు, ఏపీసిపిడిసిఎల్ ఎస్.ఈ. వెంకటేశ్వర్లు, ఏపీఎస్ ఆర్టీసీ ఆర్ఎం సత్యనారాయణ, ఒంగోలు డి.ఎస్.పి. శ్రీనివాసరావు, పంచాయతీ, మున్సిపాలిటీ అధికారులు, సంబంధిత మండలాల తహసీల్దారులు, పరీక్షలు జరిగే సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## హరితాంధ్రప్రదేశ్ లక్ష్యంగా ఏపీ గ్రీన్ సొసైటీ చైర్మన్‌గా

# కొణిదెల నాగబాబు ప్రమాణస్వీకారం!

అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు, బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్.



అమరావతి / మంగళగిరి, ఆగస్టు 29 : ప్రకృతి ఒడిలో ఆంధ్రప్రదేశ్‌ను ప్రగతి పథాన నిలపాలని, రాష్ట్రవ్యాప్తంగా పచ్చదనాన్ని అలుముకునేలా చేసి 'హరితాంధ్రప్రదేశ్ – ఆరోగ్య ఆంధ్రప్రదేశ్'ను సాకారం చేయాలనే బృహత్తర లక్ష్యంతో ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ సొసైటీ ఫర్ గ్రీనింగ్ అండ్ రీఫారెస్టేషన్ ఫర్ ఎకలాజికల్ కార్యనిర్వాహక కమిటీ చైర్మన్‌గా క్యాబినెట్ హోదాతో నియమితులైన జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, శాసనమండలి సభ్యులు కొణిదెల నాగబాబు శుక్రవారం మంగళగిరి అరణ్యభవన్‌లో అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ ప్రత్యేక కార్యక్రమానికి ఆయన సతీమణి పద్మజతో కలిసి విచ్చేసి, శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం బాధ్యతలను స్వీకరించారు. ఈ పదవికి కేబినెట్ హోదా ఉండటంతో రాష్ట్ర స్థాయి అటవీ, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలకు మరింత ఊపు రానుంది. ఈ ప్రమాణ స్వీకార మహోత్సవంలో అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు, బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్ ప్రత్యేక అతిథిగా పాల్గొని కొణిదెల నాగబాబును మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా విన్నకోట సురేష్ మీడియాతో మాట్లాడుతూ.. డిప్యూటీ సీఎం, జనసేనాని పవన్ కల్యాణ్ ఆశయాలకు 'విసిత్ ఆంధ్రప్రదేశ్ – 2047' స్వప్నానికి అనుగుణంగా, రాష్ట్రవ్యాప్తంగా అడవుల విస్తీర్ణాన్ని, పచ్చదనాన్ని 50 శాతానికి పెంచే లక్ష్యంతో కొణిదెల నాగబాబు నాయకత్వంలో ఈ పర్యావరణ యజ్ఞం అత్యంత విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ప్రజా సేవలో నిరంతరం తరించే నాగబాబు రానున్న కాలంలో మరిన్ని అత్యున్నత పదవులు అధిష్టించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత చిరంజీవి యువత నేత రవణం స్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో పర్యావరణ సమతుల్యతను కాపాడుతూ, జిల్లా స్థాయి గ్రీన్ డెవలప్‌మెంట్ ఏజెన్సీలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగేలా నూతన చైర్మన్ నాగబాబు దిశానిర్దేశం చేయడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

## బొమ్మనంపాడులో రూ.3.25 కోట్లతో

# తారు రోడ్డుకు శంకుస్థాపన

గ్రామీణ ఆర్థిక, సామాజిక అభివృద్ధికి రహదారులు కీలకం

రూ.2,123 కోట్లతో కొత్త రోడ్ల నిర్మాణాలు, మరమత్తులు

- ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి



ప్రకాశం జిల్లా ఆగస్టు 29 అద్దంకి రాష్ట్రంలో రహదారుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. అద్దంకి మండలం బొమ్మనంపాడులో ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ శనివారం పర్యటించారు. ముందుగా కాకానివారిపాలెం -- గుర్రంవారిపాలెం వయా బొమ్మనంపాడు మీదుగా రూ.3.25 కోట్లతో నిర్మించనున్న తారురోడ్డుకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ... రహదారుల అభివృద్ధితో గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయన్నారు. తద్వారా రాష్ట్రాభివృద్ధి మరింత వేగవంతమవుతుందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ.2,123 కోట్లతో కొత్త రహదారుల నిర్మాణంతో పాటు మారుమూల గ్రామాల్లోనూ రోడ్ల మరమ్మతులు చేపడుతున్నట్లు మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. గ్రామాలను పట్టణ ప్రాంతాలతో అనుసంధానించేలా కొత్త రహదారులను నిర్మిస్తున్నామని, దీనివల్ల ప్రజలకు రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడతాయని చెప్పారు. రహదారులు కేవలం రవాణా సౌకర్యాలకే పరిమితం కాదని., గ్రామాల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి కీలకంగా నిలుస్తాయని స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో కొత్త రహదారుల నిర్మాణాలను నిర్లక్ష్యంతో పూర్తిగా విస్మరించారని మంత్రి గొట్టిపాటి ఆరోపించారు. కనీసం కిలోమీటరు రోడ్డుకు కూడా సక్రమంగా మరమ్మతు చేయలేదని ఆయన విమర్శించారు. గత పాలనలో నిర్లక్ష్యానికి గురైన రహదారుల పరిస్థితిని చక్కదిద్దేందుకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్య క్రమంలో పనులు చేపడుతోందని మంత్రి వివరించారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధితో పాటు పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. మౌలిక వసతుల కల్పన, రహదారుల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రహదారులు కీలకమని, ప్రజల అవసరాలకు అనుగుణంగా పనులను వేగవంతం చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు, కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# నేత్రదానం" ఉద్యమంలో పాల్గొనండి...

దృష్టి సందేశ దాత" అవ్వండి...

జిల్లా కలెక్టర్ సాయి కాంత్ వర్మ



గుంటూరు జిల్లా ఆగస్టు 29 : నేత్రదానం ఉద్యమంలో పాల్గొనండి... దృష్టి సందేశ దాత అవ్వండి...అని ప్రజలకు జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ పిలుపునిచ్చారు. జాతీయ నేత్రదాన పక్షోత్సవాలులో భాగంగా పోస్టర్ లను శనివారం జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేత్రదానం గురించి, ప్రతి వీధిలో, ప్రతి ఊరిలో, ప్రతి సమాజ సంక్షేమ సమితిలో అన్నివిధాలా ప్రచారం చేయాలని కోరారు. ప్రజలకు చెప్పడం వల్ల ఈ ఉద్యమానికి మద్దతు లభిస్తుందన్నారు. నేత్ర దానం చేయడం ద్వారా మరణించిన అనంతరం కూడా ప్రపంచాన్ని మీ కళ్ళు చూస్తాయని అన్నారు. కళ్ళజోడు పెట్టుకొనేవారు, మధుమేహం, అధిక బ్లడ్ ప్రెషర్, ఉబ్బసం వ్యాధులతో బాధపడేవారు కూడా నేత్రదానం చేయవచ్చన్నారు. కంటి శుక్లాల (కెటరాక్ట్) ఆపరేషన్ చేయించుకొన్నవారు కూడా నేత్రదానం చేయవచ్చని తెలిపారు. ఒకరు నేత్రదానం చేయడం వల్ల ఇద్దరికి కంటి చూపు లభిస్తుందని చెప్పారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె విజయ లక్ష్మి మాట్లాడుతూ మరణించిన 6 గంటల లోపు నేత్రాలను తీయవలసి ఉంటుందన్నారు. సకాలంలో నేత్రదానం జరిగేలా చూడటంలో ముఖ్య భూమిక నిర్వహించాలన్నారు. మరణించిన వ్యక్తి తన నేత్రాలను దానం చేస్తున్నట్టు ఇదివరకే ప్రతిజ్ఞ చేసినా, చేయకపోయినా సరే, ఆ కుటుంబం వారి అనుమతితో కూడా కళ్ళను తీసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి బి.వి.రంగా రావు, అంధత్వ నివారణ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవహారిక భాష పితామహుడు గిడుగు రామమూర్తి

## జిల్లా కలెక్టర్ సాయి కాంత్ వర్మ



గుంటూరు జిల్లా ఆగస్టు 29 : వ్యవహారిక భాష పితామహుడు గిడుగు వేంకట రామమూర్తి పంతులు అని జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ అన్నారు. గిడుగు రామమూర్తి గొప్ప భాషా ప్రేమికుడు అని చెప్పారు. గిడుగు వేంకట రామమూర్తి పంతులు జయంతి సందర్భంగా తెలుగు అధికార భాషా దినోత్సవం శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా జరిగింది. జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె. ఖాజావలి గిడుగు రామమూర్తి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవహారిక భాష అనగానే వెంటనే గుర్తుకు వచ్చేది రామమూర్తి పంతులు అన్నారు. నాలుగు దశాబ్దాలకు పైగా వ్యవహారిక భాషోద్యమం కోసం గ్రాంథికవాదులతో అలుపెరగని పోరాటం చేశారన్నారు. నోటిమాటకు, చేతి రాతకు సంధానం కుదిరినప్పుడే భాషకు మాధుర్యం ఉంటుందని భావించారని చెప్పారు. పండితులకే పరిమిత మైన భాషను, కొద్ది మంది మాత్రమే చదువుకునే వెసులు బాటు ఉన్న విద్యను సామాన్య ప్రజలందరికీ అందుబాటులోకి తేవాలని ఆయన పరితపించారని పేర్కొన్నారు. శిష్టవ్యవహారిక భాషకు పట్టం కట్టినప్పుడ ఇది సాధ్యమవుతుందని సంప్రదాయ భాషావాదులపై సుదీర్ఘ పోరాటం చేశారని అన్నారు. ప్రజల భావాలకు అనుగుణంగా భాష ఉండాలనీ, వాళ్ళ భావాలను అందరికీ అర్థమయ్యేరీతిలో రాయగలగాలనీ, అందుకే వాడుక భాష చాలా అవసరం అని గిడుగు రామమూర్తి గట్టిగా వాదించారన్నారు. గురజాడ అప్పారావు, గిడుగు ఇద్దరూ అభ్యుదయవాదులు మాత్రమేకాదు, చక్కటి భావజాలాలను కలబోసుకున్న మిత్రులు అన్నారు. సవర భాష నేర్చుకొని అదే భాషలో పుస్తకాలు రాసి, సొంత డబ్బుతో బడులు ఏర్పాటు చేసి, సవరలకు చదువు చెప్పే ఏర్పాట్లను గిడుగు రామమూర్తి చేశారని తెలిపారు. ముప్పై అయిదేళ్ళ కృషితో 1931లో ఇంగ్లీషులో సవరభాషా వ్యాకరణాన్నీ, 1936లో 'సవర-ఇంగ్లీషు కోశాన్ని తయారు చేశారన్నారు. ఆదిమ సవర జాతి గిరిజనుల భాషకు లిపిని, నిఘంటువును రూపొందించిన మహనీయుడు గిడుగు అన్నారు. ప్రభుత్వం ఆయనకు కైజర్-ఏ -హింద్' అనే స్వర్ణపతకాన్ని ఇచ్చి గౌరవించిందన్నారు. 1919-20ల మధ్య వ్యావహారిక భాషోద్యమ ప్రచారం కొరకు 'తెలుగు' అనే మాసపత్రిక నడిపారని చెప్పారు. తెలుగువారు ఉన్నత స్థితిలో నిలిచినప్పుడు మన భాష, సంస్కృతి, సంప్రదాయాలను కూడా అదే స్థాయిలో ప్రపంచానికి తెలుస్తాయన్నారు. జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ మాట్లాడుతూ భాష ఔన్నత్యాన్ని పరిరక్షించుకోవాలన్నారు. వ్యవహారిక భాష ఉంటే సాధారణ ప్రజానీకంకు సైతం చేరువ అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె విజయ లక్ష్మి, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వి.విజయ లక్ష్మి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.శంకర్, గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీర్ కె.కళ్యాణ చక్రవర్తి, జిల్లా విద్యా శాఖ అధికారి డా.షేక్ సలీం భాషా, పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు కె.వి.వి సత్యనారాయణ, గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ డి.రమాకాంత్, ప్రాంతీయ రవాణా అధికారి కె.శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వానికి నరకడం తప్ప... నాటే ఆలోచనే రాలేదు

కూటమిది నరికే సంస్కృతి కాదు... నాటే సంస్కృతి

భూమాతను కాపాడుకోవడం మనందరి బాధ్యత

ప్రకృతి, ఆధ్యాత్మికతల అద్భుత సమ్మేళనం

"అశ్వత్థ నారాయణ వివాహం"

అరణ్యారామంలో రావి--వేప మొక్కలు నాటిన నాగబాబు దంపతులు

ప్రకృతి సంరక్షణలో భారత్ ప్రపంచానికే ఆదర్శంగా నిలవాలి

రావి, వేప మొక్కలు నాటిన అనంతరం మీడియాతో మాట్లాడిన ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మన్ కొణిదెల నాగబాబు



అమరావతి ఆగస్టు 29 : హరిత ఆంధ్రప్రదేశ్ లక్ష్య సాధనలో భాగంగా ప్రతి ఒక్కరూ పచ్చదనం పెంపునకు తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి, వాటి సంరక్షణకు కృషి చేయాలని ఏపీ గ్రీన్



ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మన్ కొణిదెల నాగబాబు పిలుపునిచ్చారు. శనివారం మంగళగిరిలోని అరణ్యారామం నందవనంలో సాంప్రదాయ రావి--వేప మొక్కల నాటే కార్యక్రమంలో నాగబాబు, సతీమణి పద్మజ కలిసి పాల్గొన్నారు. శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నాగబాబు దంపతులు రావి--వేప మొక్కలను నాటారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ "భూమాత మనకు పరోక్షంగా జన్మనిచ్చిన తల్లి. మనం పుట్టినప్పటి నుంచి చివరి శ్వాస వరకు అవసరమైన ఆహారం, నీరు, గాలి, నివాసం వంటి ఎన్నో వనరులను భూమాత నుంచే పొందుతున్నాం. మన తల్లిదండ్రులు మనకు పెట్టే ప్రతి ఆహారపు ముద్ద కూడా భూమాత ప్రసాదించినదే. అలాంటి భూమాతకు తిరిగి మనం ఏమి చేస్తున్నాం అని ప్రతి ఒక్కరు ఆలోచించాలి. అడవులను నరికి వేయడం, విచక్షణారహితంగా మైనింగ్ చేయడం, ప్రకృతిని కాలుష్యం చేయడం ద్వారా మనమే భూమాతను గాయపరుస్తున్నాం. భూమాతను కాపాడటం మన బాధ్యత మాత్రమే కాదు, మన కర్తవ్యం.

ప్రకృతి పరిరక్షణకు... అశ్వత్థ నారాయణ వివాహం

భారతీయ సంప్రదాయంలో ప్రత్యేక ప్రాధాన్యం కలిగిన అశ్వత్థ నారాయణ వివాహం సంప్రదాయం ప్రకృతి, ఆధ్యాత్మికత, సామరస్యానికి ప్రతీక. రావి, వేప చెట్లను ఒకే గుంతలో నాటే ఈ సంప్రదాయంలో రావి చెట్టును విష్ణుమూర్తికి, వేప చెట్టును లక్ష్మీదేవికి ప్రతీకలుగా భావించడం మన సంస్కృతిలో ప్రకృతికి ఇచ్చిన విశిష్ట స్థానం. రావి, వేప చెట్లు కలిసి పెరగడం ద్వారా పచ్చని పరిసరాల ఏర్పాటుకు, స్వచ్ఛమైన వాతావరణానికి, జీవ వైవిధ్య పరిరక్షణకు ఎంతో దోహదపడుతుంది. ఈ చెట్లు దాదాపు 250 జీవరాశులకు ఆవాసంగా మారి, ప్రకృతి సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయి.

ఆ ఆలోచనే మమ్మల్ని కలిపింది

ఏదైనా మంచి పని మొదలుపెట్టే ముందు మొక్క నాటడం నా అలవాటు. ప్రకృతిని ప్రేమించడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, నాకూ ఒకే రకమైన ఆలోచనలు ఉన్నాయి. నిన్న ముఖ్యమంత్రి ని కలిసినప్పుడు పర్యావరణంపై ఆయనకున్న నిబద్ధత నాకు స్పష్టంగా తెలిసింది. రాబోయే తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలనే ఉమ్మడి సంకల్పమే మమ్మల్ని ఇలా ఒకే వేదికపైకి తెచ్చింది. గత ప్రభుత్వంలోని వారికి చెట్లను నరకడమే తప్ప, నాటాలనే ఆలోచనే వాళ్లకు రాలేదు. ఏ కార్యక్రమం చేసినా అడ్డువచ్చిన చెట్లను నరుక్కుంటూ పోయారు. పర్యావరణాన్ని కాపాడుకోవడం కోసం కెన్యా వంటి దేశాలే అడవులకు, వన్యప్రాణులకు ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నాయి. మరి జ్ఞానానికి పుట్టినిల్లు అయిన మన భారతదేశం, పర్యావరణ పరిరక్షణలో ప్రపంచానికే ఆదర్శంగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

అరణ్యారామం డిజైన్లు పరిశీలించిన నాగబాబు

రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖల పరిశోధన, శిక్షణ కార్యక్రమాల పర్యవేక్షణ కోసం ?24 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 'అరణ్యారామం' భవన డిజైన్లను నాగబాబు పరిశీలించారు. ఈ భవన నిర్మాణాన్ని 10 నెలల్లో పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశామని పీసీసీఎఫ్ చీఫ్ పి.వి. చలపతిరావు నాగబాబు కి వివరించారు. అలాగే తాడేపల్లి పరిధిలోని అటవీ ప్రాంత వివరాలను తెలియజేశారు. ఈ భవన నిర్మాణ ప్రక్రియలో భాగంగా తొలగించాల్సి వచ్చిన 73 చెట్లను వృథాగా నరికేయకుండా, వేరే చోట విజయవంతంగా పునఃప్రతిష్ఠాపన చేశారు. ఈ విధంగా వేరే చోట నాటిన చెట్లను నాగబాబు స్వయంగా పరిశీలించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీసీసీఎఫ్ పి.వి.చలపతిరావు, సీసీఎఫ్ వైల్డ్ లైఫ్ ఎన్. నాగేశ్వరరావు, సీసీఎఫ్ గుంటూరు వై. శ్రీనివాసరెడ్డి, సీసీఎఫ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఏపీ గ్రీన్ బి.ఎన్.ఎన్. మూర్తి, డిఎఫ్ఓ గుంటూరు హిమశైలజ పాల్గొన్నారు.

## ప్రత్యేక సంక్షిప్త ఓటరు సవరణలో

# అభ్యంతరాలను పరిష్కరించాలి

రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్, జిల్లా ఎలక్టోరల్ అబ్జర్వర్ కె. కన్నబాబు వెల్లడి!

జిల్లాలో ఓటర్ల సవరణ తీరును వివరించిన జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్ వి.!



బాపట్ల జిల్లా ఆగస్టు 29 : ప్రత్యేక సంక్షిప్త ఓటరు సవరణ జాబితా ప్రక్రియలో క్లైములు అభ్యంతరాలు పారదర్శకంగా పరిష్కరిస్తున్నట్లు పౌర సరఫరాల కమిషనర్ బాపట్ల జిల్లా ఎలక్ట్రోల్ అబ్జర్వర్ కె కన్నబాబు తెలిపారు. శనివారం, బాపట్ల జిల్లాలో క్లైములు మరియు అభ్యంతరాలపై ఆయన క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా స్థానిక కలెక్టరేట్ లోని వీక్షణ సమావేశ మందిరంలో ప్రత్యేక సంక్షిప్త ఓటర్ల సవరణ జాబితా ప్రక్రియలో క్లైములు అభ్యంతరాలపై వివిధ రాజకీయ పార్టీల నాయకులతో జిల్లా ఎలక్ట్రోల్ అబ్జర్వర్ కె.కన్నబాబు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తొలుత జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్.వి జిల్లాలో నిర్వహిస్తున్న ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా



ప్రక్రియను జిల్లా ఎలక్ట్రోల్ అబ్జర్వర్ కు ఆయన వివరించారు. ముసాయిదా జాబితాకు ముందు జిల్లాలో 10,50,605 ఓటర్లు ఉన్నారని, అందులో గైర్హాజరు, మరణాలు, మార్పులకు సంబంధించి 1,10,216 పోగ తుది ముసాయిదా జాబితా 9,40,389 మంది ఓటర్లు ఉన్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో ఇదివరకు 1,212 పోలింగ్ స్టేషన్లు ఉండగా, ఇప్పుడు అదనంగా 155,మొత్తం 1,367 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. జిల్లాలో 1,59,116 నోటీసులు పంపిణీ చేసినట్లు, నోటీసులు పంపిణీలో పెండింగ్ లేవని ఆయన చెప్పారు. ఇప్పటివరకు 58,065 హియరింగ్ పూర్తి చేసినట్లు, మిగిలినవి నిర్ణీత గడువులోపు పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. అసెంబ్లీ నియోజకవర్గ వారీగా బుక్ ఏ కాల్, ఎన్జీఎస్పీ, ఫామ్ 6,7,8 వివరాలను కలెక్టర్ ఎలక్ట్రోల్ అబ్జర్వర్ కు తెలిపారు. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా ఎలక్ట్రోల్ అబ్జర్వర్ కే కన్నబాబు మాట్లాడుతూ, ఎస్ ఐ ఆర్ ప్రక్రియ రాజకీయ పార్టీల అభ్యర్థన మేరకు ప్రభుత్వం పొడిగించినట్లు ఆయన చెప్పారు. క్లైములు మరియు అభ్యంతరాలను తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. సెప్టెంబర్ 28 నాటికి క్లైమ్ లు మరియు అభ్యంతరాలు పరిష్కరించడం జరుగుతుందని, తుది జాబితా అక్టోబర్ 3 నాటికి పూర్తవుతుందని ఆయన చెప్పారు. రాజకీయ పార్టీల నాయకులందరికీ ఎస్.ఐ.ఆర్ ప్రక్రియపై పూర్తి సమాచారం అందించినట్లు ఆయన తెలిపారు. ప్రతి నియోజకవర్గముకు మరియు ప్రతి పోలింగ్ స్టేషన్కు ఒక బిఎల్ఏ ను నియమించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన చెప్పారు. దీనివలన ప్రక్రియలో పారదర్శకత, అభ్యంతరాలను పరిష్కరించుకునే అవకాశం ఉంటుందన్నారు. ఇది ప్రజాస్వామిక ప్రక్రియ అని, ఎక్కడ పొరపాటు జరగకుండా రాజకీయ పార్టీ నాయకులు చూసుకోవడానికి వీలుంటుందని ఆయన చెప్పారు. పారదర్శకతలో భాగంగా అందరికీ డ్రాఫ్ట్ ఎలక్ట్రోడ్ రోల్ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో ప్రతి స్థాయిలో పారదర్శకత పాటించాలన్నారు. ఈ ప్రక్రియలో ఓటు పోకుండా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. క్లైములు అభ్యంతలపై చీరాల మరియు బాపట్ల లో రెండు పోలింగ్ స్టేషన్లను తనిఖీ చేసినట్లు జిల్లా ఎలక్ట్రోల్ అబ్జర్వర్ కె. కన్నా బాబు తెలిపారు. ఈరోజు రేపు ప్రత్యేక ప్రచార కార్యక్రమాల సందర్భంగా క్లైమ్లు మరియు అభ్యంతరాలు స్వీకరించడం జరుగుతుందని ఆయన చెప్పారు. నో మ్యాపింగ్ లకు సంబంధించి నోటీసులు జారీచేసిన వారి వద్ద సంబంధిత పత్రాలను సేకరించి హియరింగ్ నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. అవసరమైన చోట బీఎల్ఏ లను నియమించి ప్రక్రియ సజావుగా జరిగే విధంగా తోడ్పాటు ఇవ్వాలని ఆయన పొలిటికల్ పార్టీ సభ్యులకు తెలిపారు. భారత ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పూర్తిస్థాయిలో పారదర్శకతో ప్రక్రియ కొనసాగుతుందని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా పలు రాజకీయ పార్టీ నాయకులు లేవనెత్తిన సమస్యలపై జిల్లా ఎలక్ట్రోల్ అబ్జర్వర్ కె. కన్నబాబు సావధానంగా విని వారి సమస్యలను నివృతి చేస్తూ, మరికొన్నింటిని పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ఆయన జిల్లా ఎన్నికల అధికారికి సూచించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల, చీరాల రేపల్లె రెవెన్యూ డివిజన్ అధికారులు హరికుమార్, నరసింహారావు, శ్రీదేవి, కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి మల్లికార్జున్ రావు,ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ షఫీ, జనసేన, వై ఎస్ ఆర్ సి పి, బిజెపి, సిపిఎం,బీఎస్పీ, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు, మాధవి, మాల్యాద్రి, బాల నారాయణ, గంగయ్య, రాజారాం, బాలాజీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు భాషకు గిడుగు రామ్మూర్తి సేవలు చిరస్మరణీయం

నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్

**గాంధీ క్షేత్రంలో ఘనంగా గిడుగు రామమూర్తి జయంతి వేడుకలు, తెలుగు భాషా దినోత్సవ వేడుకలు**



అవనిగడ్డ ఆగస్టు 28 శ్రీవార్త: తెలుగు వాడుక భాషకు గిడుగు రామ్మూర్తి సేవలు చిరస్మరణీయం అని నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ అన్నారు. శనివారం అవనిగడ్డలోని గాంధీ క్షేత్రంలో వ్యవహారిక తెలుగు భాషా పితామహులు స్వర్గీయ గిడుగు వెంకట రామమూర్తి జయంతి వేడుకలు, తెలుగు భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామీణ యువజన వికాస సమితి ఆధ్వర్యంలో గిడుగు రామమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మండలి వెంకట్రామ్ మాట్లాడుతూ గ్రాంథిక భాషగా ఉన్న తెలుగును సామాన్యుడికి చేరువ చేసేందుకు గిడుగు రామ్మూర్తి తెలుగు వాడుక భాషను రూపొందించి భాషాభివృద్ధికి సేవ చేశారన్నారు. రామమూర్తి స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ తెలుగు భాషను కాపాడుకోవాలని కోరారు. ఈ సందర్భంగా దివిసీమ లలిత కళా సమితి ప్రధాన కార్యదర్శి కూనపరెడ్డి చంద్రశేఖర్ తెలుగు పాటలు ఆలపించి తెలుగు భాష ఔన్నత్యం చాటి చెప్పారు. కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, జనసేన జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, గాంధీ క్షేత్రం ప్రధాన కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు, నీటి సంఘం అధ్యక్షులు రేపల్లె రవీంద్ర, మాజీ పీఏసీఎస్ అధ్యక్షులు రేపల్లె మాధవ, జనసేన పార్టీ నాయకులు గుడివాక శివరావు, గరికపాటి హరిబాబు, తుంగల నరేష్, కమ్మిలి సాయి భార్గవ, బాలకృష్ణ, హేము, వాహేదుల్లా తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం
## జాతీయ క్రీడా దినోత్సవ ర్యాలీలో విక్కుర్తి



అవనిగడ్డ ఆగస్టు 29 : హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా అవనిగడ్డ సబ్‌జోన్ వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో శనివారం భారీ తిరంగా ర్యాలీ నిర్వహించారు. క్రీడా జ్యోతిని చేతబట్టి విద్యార్థులు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ విక్కుర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ, మేజర్ ధ్యాన్‌చంద్ పుట్టినరోజును పురస్కరించుకుని జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై కూడా ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. ప్రతిరోజూ క్రీడలు ఆడటం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, పట్టుదల, జట్టుగా పనిచేసే మనస్తత్వాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. గత రెండు రోజులుగా నిర్వహించిన వివిధ క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు విక్కుర్తి శ్రీనివాసరావు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేలా ఇంతటి చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించిన వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులను ఈ సందర్భంగా విక్కుర్తి అభినందించారు.

## నేపాల్ జల ప్రళయంలో చిక్కుకొని మరణించిన వారి ఆత్మలకు శాంతి కలగాలని కంచి పీఠాధిపతి మోక్ష దీపం వెలిగించారు ....!!!!

(ఆధ్యాత్మిక సేవకులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు)





కంచి,శ్రీ వార్త ప్రత్యేక ప్రతినిధి: నేపాల్ లో సంభవించిన భయంకర ఆకస్మిక వరదల్లో మరణించిన వారి ఆత్మ శాంతికోసం కంచి కామకోటి పీఠం 70 వ జగద్గురువులు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి ప్రార్థనలు జరిపించారు. తమిళనాడు కాంచీపురంలోని సుప్రసిద్ధ కామాక్షి అమ్మవారి ఆలయ రాజగోపురంపై ఈ విపత్తులో ప్రాణాలు కోల్పోయిన బాధితుల ముక్తికోసం " మోక్ష దీపం" వెలిగించారు. మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ఆలయంలో తూర్పు దిక్కున ఉన్న ప్రధాన రాజగోపురంపై మోక్ష దీపాన్ని వెలిగించారు. ప్రకృతి



వైపరీత్యం వల్ల తీవ్రంగా నష్టపోయిన పొరుగు దేశం నేపాల్ ప్రజలకు కంచి పీఠం ఈ విధంగా తమ ఆధ్యాత్మిక, మానవీయ సంఘీభావాన్ని ప్రకటించింది. సనాతన ధర్మంలో అకాల మరణం చెందిన లేదా విపత్తులలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మలకు సద్గతులు కలగాలని ఆలయ గోపురంపై దీపాన్ని వెలిగించడం ఒక పవిత్ర సంప్రదాయం. హిమాలయాలలో సంభవించిన హిమానీనదాల విశ్చిన్నం కారణంగా నేపాల్ - టిబెట్ సరిహద్దుల్లో భారీ వరదలు సంభవించి వందలాది మంది ప్రజలు మరణించారు. వేలాది మంది గల్లంతయ్యారు. ఈ వరదల్లో చిక్కుకుపోయిన పలువురు తెలుగు రాష్ట్రాల మరియూ భారతీయ యాత్రికుల క్షేమ సమాచారాలపై కూడా కంచి పీఠాధిపతులు పర్యవేక్షించి, అధికారులతో మాట్లాడారు.

## వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వ సేవలు

జిల్లా కలెక్టర్ సి.యం. సాయికాంత్ వర్మ ఆదేశం!



గుంటూరు జిల్లా ఆగస్టు 29 : వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు అందించడంలో అధికారులు మానవతా దృక్పథంతో వ్యవహరించాలని, వారి సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ సి యం సాయి కాంత్ వర్మ ఆదేశించారు. విభిన్న ప్రతిభావంతులు, వృద్ధులు తమ సమస్యలను సులభంగా తెలియజేసి పరిష్కారం పొందేలా జిల్లా కలెక్టరేట్‌లో శనివారం ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వికలాంగులు, వృద్ధులు తమ వ్యక్తిగత, సామాజిక, సంక్షేమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం, పింఛన్లు, ఇళ్ల స్థలాలు, రేషన్, ఆరోగ్యం, ధ్రువపత్రాలు తదితర అంశాలకు సంబంధించిన అర్జీలను అధికారులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వికలాంగులు, వృద్ధులు కార్యాలయాల చుట్టూ తిరగకుండా వారి సమస్యలను ప్రత్యేకంగా స్వీకరించి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు చేపట్టామన్నారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు అందించడంలో అధికారులు మానవతా దృక్పథంతో వ్యవహరించాలన్నారు.

## ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో ఏడవ స్థానం.. జిల్లాలో ప్రథమ స్థానం



ఇంచార్జి విక్కుర్తి నాయకత్వ పటిమకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు.

అవనిగడ్డ ఆగస్టు 29 శ్రీ వార్త: తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో అవనిగడ్డ నియోజకవర్గానికి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం, రాష్ట్ర స్థాయిలో ఏడవ స్థానం దక్కించుకుంది. గడచిన రెండేళ్లుగా నియోజకవర్గ తెలుగుదేశం పార్టీకి ఇంచార్జి లేకపోవడంతో స్తబ్దుగా ఉన్న తెలుగుదేశం శ్రేణుల్లో విక్కుర్తి శ్రీనివాస్ ను అధిష్టానం ఇంచార్జిగా నియమించడంతో రెట్టించిన ఉత్సాహంతో పని చేసి నియోజకవర్గాన్ని జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలబెట్టారు. పార్టీలో వర్గవిభేదాలకు తావులేకుండా అన్ని వర్గాలను గ్రామ మండల స్థాయిలో ఏకం చేసి ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని విజయవంతంగా నడిపించడంలో నూతన ఇంచార్జి విక్కుర్తి శ్రీనివాస్ చూపిన చొరవే కృష్ణ జిల్లాలో ప్రథమ స్థానం, రాష్ట్ర స్థాయిలో ఏడవ స్థానం సాధించడానికి ముఖ్య కారణం అని కార్యకర్తలు పేర్కొంటున్నారు. పార్టీ కార్యక్రమ నిర్వహణ విషయంలో సాంకేతికతను అందిపుచ్చుకొని పాతతరం నాయకులు ఉన్న చోట స్వంతంగా సాంకేతిక సిబ్బందిని వారికి తోడుగా పంపి రెండేళ్లలో పార్టీ ఏమీ చేసింది, ఏ కుటుంబానికి ఎంత లబ్ధి చేకూరింది అన్న విషయాన్ని క్షేత్ర స్థాయిలోకి తీసుకు వెళ్లడానికి ఈ ఏర్పాటు ఎంతో దోహదపడిందని కార్యకర్తలు అంటున్నారు. ఇంచార్జి విక్కుర్తి నాయకత్వ పటిమకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు.రెండేళ్ల పాటు ఇంచార్జి లేని నియోజకవర్గంలో నియోజకవర్గ బాధ్యతలు చేపట్టిన కొద్ది రోజుల్లోనే పార్టీలోని అన్ని వర్గాలను ఏకం చేసి 70692 ఇళ్లకు ప్రభుత్వం చేసిన కార్యక్రమాన్ని విజయవంతంగా తీసుకువెళ్లడంలో విక్కుర్తి శ్రీనివాస్ చూపిన చొరవను రాష్ట్ర నాయకత్వం ప్రశంసించింది. ప్రజలకు ప్రతి నిత్యం

కార్యాలయంలో అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం పని చేస్తూనే పార్టీ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని కూడా అంతే శ్రద్ధతో గ్రామాల్లో నిర్వహిస్తున్న తీరు అభినందనీయమని, రానున్న స్థానిక ఎన్నికల్లో కూడా ఇదే రకమైన కృషి చేసి పార్టీకి మంచి విజయం అందించాలని రెండు రోజుల క్రితం అవనిగడ్డ నియోజకవర్గాన్ని సందర్శించిన జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరంకి గురుమూర్తి ప్రత్యేకంగా అభినందించగా, ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్న రాష్ట్ర నాయకత్వం సైతం శనివారం ప్రత్యేకంగా అభినందించింది. పార్టీ నియోజకవర్గ బాధ్యతలు స్వీకరించిన కేవలం నెల లోపే రాష్ట్ర స్థాయిలో నియోజకవర్గాన్ని ఏడవ స్థానంలో నిలిపిన విక్కుర్తి నాయకత్వాన్ని కార్యకర్తలు స్వాగతిస్తూ ఇదే ఒరవడితో రానున్న రోజుల్లో పార్టీని మరింతగా బలోపేతం చేయాలని కోరుతున్నారు.

# గుంటూరు ఛానల్ పర్చూరు వరకు పొడిగింపు

ఏడు దశాబ్దాల కల సాకారం దిశగా అడుగులు

గుంటూరు ఛానల్ ఇంజనీరింగ్ అధికారులతో ఎమ్మెల్యే ఏలూరి ముఖాముఖి

ప్రాజెక్టు పూర్తి చేసే బాధ్యత నాదే

రైతాంగానికి సాంబన్న భరోసా



బాపట్ల జిల్లా ఆగస్టు 29 : పర్చూరు ఏడు దశాబ్దాలుగా ఎదురుచూపులు... మూడు తరాలుగా ఎండిన బీళ్లు... ఎన్నో ప్రభుత్వాలు మారినా తీరని దాహం. ఇప్పుడు ఆ కల నెరవేరే క్షణం ఆసన్నమైంది. గోదావరి జలాలు పర్చూరు గడపతొక్కే రోజు దగ్గర పడిందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు రైతాంగానికి భరోసా ఇచ్చారు. గుంటూరు ఛానల్ ను పర్చూరు వరకు పొడిగించే ఏడు దశాబ్దాల కల ఎన్డీఏ ప్రభుత్వంలో త్వరలో సాకారం కాబోతోందని, ఈ ప్రాజెక్టు పూర్తి చేసేందుకు ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. శనివారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో గుంటూరు ఛానల్ ను ఇంజనీరింగ్ అధికారుల ముఖాముఖిలో ఆయన ఈ మేరకు వివరాలు వెల్లడించారు.

పర్చూరు నియోజకవర్గంలో 28 వేల ఎకరాలకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించే లక్ష్యంతో చేపట్టిన ఈ మహా యజ్ఞంలో ఎలాంటి రాజీ ఉండదని ఎమ్మెల్యే ఏలూరి స్పష్టం చేశారు. ప్రాజెక్టు పురోగతిని ఎప్పటికప్పుడు రైతాంగం దృష్టికి తీసుకెళ్లే బాధ్యతను తాను వ్యక్తిగతంగా తీసుకుంటానని, ప్రభుత్వంతో సమన్వయం చేసి పనులు వేగవంతం చేస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటివరకు మెయిన్ కెనాల్ ప్లానింగ్ మాత్రమే పూర్తయిందని, డిస్ట్రిబ్యూటర్ సిస్టం, మెయిన్ కెనాల్ నిర్మాణాన్ని దశలవారీగా చేపడతారని ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. ప్రాజెక్టుపై రైతుల్లో అనేక అపోహలు ఉన్నాయని, ఇంజనీరింగ్ అధికారులు తగిన సమయంలో పూర్తి వివరణ ఇవ్వకపోవడం, పనుల పురోగతి స్థితి తెలియకపోవడమే రైతాంగం ఆందోళనకు కారణమని పేర్కొన్నారు. దీనిని అధిగమించేందుకు త్వరలో పర్చూరులో రైతుల భాగస్వామ్యంతో భారీ ఎత్తున అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామని వెల్లడించారు గుంటూరు ఛానల్ విస్తరణ పథకం రెండో పంచవర్ష ప్రణాళిక కాలంలోనే ప్రారంభమైందని, 2018లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు దృఢ సంకల్పంతో గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించేందుకు రూ. 274 కోట్లు కేటాయించారని ఎమ్మెల్యే ఏలూరి గుర్తు చేశారు. అయితే ఎన్నికల అనంతరం ప్రభుత్వం మారడంతో ఎలాంటి కారణం లేకుండా టెండర్లు రద్దయ్యాయని, గత ఐదేళ్లలో ప్రాజెక్టు ఒక్క అడుగు కూడా ముందుకు సాగలేదని ఆరోపించారు. వైసిపి ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టును నిర్వీర్యం చేశారని విమర్శించారు.

కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే గుంటూరు ఛానల్ కోసం అనుభవం ఉన్న అధికారులను నియమించారని, ఈ అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబును పలుమార్లు కలిసి చర్చించగా ఆయన సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే ఏలూరి వెల్లడించారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయిన వెంటనే కృష్ణా బేసిన్‌లో సుమారు 3,000 టీఎంసీల నీరు వృథాగా సముద్రంలో కలుస్తుందని, వర్షాకాలంలో 100 రోజులు వినియోగించుకున్నా సరిపడా నీరు అందుబాటులో ఉంటుందని ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. గ్రావిటీ ద్వారా ప్రవహించే పోలవరం ఎడమ కాలువ ద్వారా కృష్ణా బేసిన్‌కు పుష్కలంగా నీరు లభించే అవకాశం ఉందని వివరించారు. గుంటూరు పట్టణ తాగునీటి అవసరాలకు ఉపయోగపడే ఈ ఛానల్, పెద్ద నందిపాడు మీదుగా పర్చూరుకు చేరేలా రూపొందించారని, నీటి లభ్యతలో ఇబ్బంది లేదన్న కారణంగానే 2018లో పనులు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. గుంటూరు జిల్లాలో 24 కిలోమీటర్ల పరిధిలో ఉన్న ఈ ఛానల్, బాపట్ల జిల్లాలో మరో 4 కిలోమీటర్ల మేర పొడిగించి తొండి వాగు వరకు చేరుతుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. గుంటూరులో 24 కిలోమీటర్ల మేర భూసేకరణ ద్వారా 20 వేల ఎకరాలకు, పర్చూరు నియోజకవర్గంలో 4 కిలోమీటర్ల మెయిన్ కెనాల్ కోసం సుమారు 50 వేల ఎకరాల భూసేకరణ చేపట్టాల్సి ఉందని, దీనివల్ల మొత్తం 28 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని వివరించారు. అడుసుమల్లి వద్ద చేపట్టనున్న లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ద్వారా అదనంగా 11,115 ఎకరాలకు సాగునీరు లభిస్తుందని తెలిపారు. 50 వేల ఎకరాల భూసేకరణకు సంబంధించి పది నుంచి పదిహేను రోజుల్లో ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయనుందని ఎమ్మెల్యే ఏలూరి వెల్లడించారు. ఈ భూసేకరణను మెయిన్ కెనాల్, డిస్ట్రిబ్యూటరీ సిస్టం కింద రెండు దశలుగా చేపడతారని పేర్కొన్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టు స్తంభించడం వల్ల విలువైన సమయం వృథా అయిందని, అంగుళం కూడా పని ముందుకు సాగకపోవడంతో రైతులు తీవ్ర నిరాశకు గురయ్యారని ఎమ్మెల్యే ఏలూరి వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ప్రాజెక్టుకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి పూర్తి చేయించేందుకు కృషి చేస్తున్నారని, రైతులందరి భాగస్వామ్యంతో ఛానల్ నిర్మాణాన్ని పూర్తి చేసి గోదావరి జలాలు అందించేందుకు కలిసికట్టుగా పనిచేద్దామని అధికారులకు, రైతాంగానికి ఎమ్మెల్యే ఏలూరి పిలుపునిచ్చారు.

# మాతృభాషకు సముచిత పీఠం

తెలుగు భాషా పరిరక్షణకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని

మంత్రి కందుల దుర్గేష్ ఉద్ఘాటన!

విజయవాడ అంబేద్కర్ కళావేదికలో వైభవంగా తెలుగు భాషా దినోత్సవం

సెప్టెంబర్ మొదటి వారంలో 'నంది నాటకోత్సవాలపై' కీలక ప్రకటన చేస్తామని వెల్లడి!

గిడుగు రామమూర్తి పంతులు 163వ జయంతి సందర్భంగా 19 మంది ప్రముఖులకు 'తెలుగు భాషా పురస్కారాలు-2026' ప్రదానం (రూ. 25,000 నగదు, జ్ఞాపిక, ప్రశంసా పత్రం బహూకరణ






విజయవాడ ఆగస్టు 29 : సెప్టెంబర్ మొదటి వారంలో నంది నాటకోత్సవాల నిర్వహణపై కీలక ప్రకటన చేస్తామని, ఏడాదిలోనే వీటిని కూటమి ప్రభుత్వం అత్యంత ఘనంగా నిర్వహిస్తుందని సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. విజయవాడ గవర్నర్ పేటలోని డా.బి.ఆర్. అంబేద్కర్ స్వరాజ్ మైదానంలో ఉన్న డా. బీ. ఆర్. అంబేద్కర్ కళావేదికలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో తెలుగు వాడుక భాష ఉద్యమ పితామహుడు గిడుగు వేంకట రామమూర్తి పంతులు 163వ జయంతి (తెలుగు భాషా దినోత్సవం) వేడుకలు శనివారం వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ 19 మంది ప్రముఖులకు 'తెలుగు భాషా పురస్కారాలు-2026' అందజేశారు. పురస్కార గ్రహీతలకు ప్రశంసా పత్రం, జ్ఞాపికతో పాటు రూ. 25,000 నగదు బహూకరించారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన అనంతరం ప్రజలు మాట్లాడే భాషకు విద్యా సాహిత్య రంగాల్లో సముచిత స్థానం కల్పించేందుకు కృషి చేసిన గిడుగు రామమూర్తి పంతులు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు.. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. గ్రంథాలకే పరిమితమైన తెలుగును ప్రజాక్షేత్రంలోకి తెచ్చిన మహోన్నతుడు గిడుగు వెంకట రామమూర్తి పంతులు అని కొనియాడారు. కందుకూరి, గురజాడ, గిడుగుల కృషి వల్లే వ్యావహారిక భాష ఉద్యమం రూపుదిద్దుకుందన్నారు. సవర భాషకు లిపిని రూపొందించి, బ్రిటిష్ ప్రభుత్వం తనకు ఇచ్చిన పారితోషికాన్ని సైతం ఆదివాసీల విద్యాభివృద్ధికి వెచ్చించిన త్యాగధనుడు, సంఘసంస్కర్త గిడుగు అని గుర్తుచేశారు. తెలుగు భాషా పురస్కారాల ఎంపికకు సంబంధించిన జి.ఓ ను కూడా తెలుగులోనే జారీ చేయడం కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లు మాతృభాషకు పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. ప్రతి జిల్లాలో వ్యావహారిక భాషా సంఘాల ఏర్పాటుకు సాంస్కృతిక శాఖ తరఫున పూర్తి సహకారం ఉంటుందని, ఈ దిశగా చర్యలు తీసుకోవాలని అధికార భాషా సంఘం చైర్మన్‌కు సూచించారు. ఇంగ్లీష్, హిందీ నేర్చుకోవడం అవసరమే అయినా, మాతృభాషను మరువకూడదని పిలుపునిచ్చారు. కన్నతల్లి పాలతో పెరిగిన బిడ్డను మాతృభాషతో, పోత పాలతో పెరిగిన బిడ్డను ఆంగ్లంతో పోలుస్తూ ప్రాథమిక విద్య తెలుగులోనే సాగాలని నొక్కిచెప్పారు. ప్రతి ఏటా ఉగాది, కందుకూరి, తెలుగు భాషా పురస్కారాలను క్రమం తప్పకుండా ప్రదానం చేస్తామని వెల్లడించారు. పర్యాటక సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి షంషేర్ సింగ్ రావత్ మాట్లాడుతూ.. ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్'గా గుర్తింపు పొందిన తెలుగు భాషకు అగ్రతాంబూలం ఇవ్వాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరూ తెలుగులో రాయడం, మాట్లాడడం, చదవడాన్ని ప్రోత్సహించినప్పుడే గిడుగు రామమూర్తి పంతులు ఆశయాలను నెరవేర్చినట్లవుతుందని అన్నారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ ప్రాంతంలో పని చేస్తుండటం వల్ల తనకూ తెలుగు భాషపై గౌరవం మరింత పెరిగిందన్నారు. గిడుగు రామమూర్తి పంతులు సాగించిన వ్యావహారిక భాషా ఉద్యమ ఫలితంగానే నేడు సామాన్య ప్రజలకు కూడా భాష ఎంతో చేరువైందని కొనియాడారు. సాంస్కృతిక సృజనాత్మక సమితి చైర్ పర్సన్ తేజస్వి పొడపాటి మాట్లాడుతూ.. తెలుగు భాషా పరిరక్షణకు, ఉనికికి కృషి చేసిన మహనీయుల చరిత్రను భావితరాలకు అందించాలని కోరారు. గిడుగు జీవితాంతం చేసిన పోరాట ఫలమే నేడు మనం చదువుకుంటున్న సాహిత్యం, కావ్యాలు, పాఠ్యాంశాలని స్పష్టం చేశారు. భాషా వికాసానికి కృషి చేస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి కందుల దుర్గేష్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ మాట్లాడుతూ.. తెలుగు భాషకు పూర్వవైభవం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. నాటకరంగం ద్వారానే భాష ప్రజల హృదయాలకు మరింత చేరువైందని, త్వరలోనే నంది నాటకోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. మండలి వెంకటకృష్ణారావు అధికార భాషా సంఘం చైర్మన్ పూల త్రివిక్రమ్ రావు మాట్లాడుతూ.. వాడుక భాషా పరి వ్యాప్తికి గిడుగు రామమూర్తి పంతులు తమ జీవితాన్ని ధారపోశారన్నారు. కందుకూరి, గురుజాడ, గిడుగులతో పాటు సీపీ బ్రౌన్, పొట్టి శ్రీరాములు, ఎన్టీఆర్ వంటి మహనీయులు తెలుగుకు అందించిన సేవలు అనన్యమైనవని గుర్తుచేశారు. 'ఐ లవ్ విజయవాడ' వంటి నామఫలకాలు తెలుగులోనే ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరినట్లు వెల్లడించారు. ప్రతి ఇంట్లో తెలుగు వినిపించాలని, సభా సంఘాల ఏర్పాటుకు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు చెప్పారు.

పుస్తకావిష్కరణ ఁ పురస్కార గ్రహీతలు:

ఈ వేడుకలో గిడుగు వేంకట రామమూర్తి పంతులు మునిమనవడు నాగేశ్వరరావు రచించిన 'కావ్య మల్లికలు' పుస్తకాన్ని మంత్రి కందుల దుర్గేష్ ఆవిష్కరించారు. తెలుగు భాషా పురస్కారాలు అందుకున్న జంధ్యాల కనకదుర్గ, చందలూరి నారాయణరావు, యు.భూదేవి, కె.పుష్ప, ముత్తేవి రవీంద్రనాథ్, బాలాంతపు వెంకట రమణ, అబ్దుల్ హకీమ్ జాని, ఎస్.వి. రాఘవేంద్రరావు, పి.విజయ్ కుమార్, బొగ్గవరపు మాల్యాద్రి, చిలుకూరి శ్రీనివాసరావు, నాగసూరి వేణుగోపాలరావు, జంధ్యాల శరత్ బాబు, కోయి కోటేశ్వరరావు, కే.వి.ఎల్.ఎన్. శర్మ, ఎం.రామకృష్ణ, వీవీఐటీయూ పుస్తక ప్రచురణ సంస్థ, వేమూరి శ్రీనివాస్, కొల్లి రమావతి లు మాట్లాడుతూ.. భాషా వికాసానికి కృషి చేస్తున్న తమను గుర్తించి పురస్కారాలు అందజేసిన మంత్రి కందుల దుర్గేష్‌కు, కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అంతకుముందు కళావేదికకు విచ్చేసిన మంత్రి కందుల దుర్గేష్ కు వివిధ జానపద నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కళా వేదిక ప్రాంగణంలో ఏర్పాటుచేసిన తెలుగు తల్లి విగ్రహానికి మంత్రి కందుల దుర్గేష్ పూలమాలవేసి నమస్కరించారు.. కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, సాంస్కృతిక సృజనాత్మక సమితి చైర్ పర్సన్ తేజస్వి పొడపాటి, మండలి వెంకటకృష్ణారావు అధికార భాష సంఘం చైర్మన్ పూల త్రివిక్రమ రావు, 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్, నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, జానపద అకాడమీ చైర్మన్ వంపూరు గంగులయ్య, రాష్ట్ర సాంఘిక సంక్షేమ బోర్డు చైర్మన్ పోతుల బాలకోటయ్య, గిడుగు వెంకట రామమూర్తి పంతులు ముని మనవడు నాగేశ్వరరావు తెలుగు భాషాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రస్ట్ ప్రారంభోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించిన టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొనకళ్ల బుల్లయ్య



మచిలీపట్నం శ్రీవార్త న్యూస్: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొనకళ్ల బుల్లయ్య చే స్వేచ్ఛ ఎడ్యుకేషన్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ పోస్టర్ అవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొనకళ్ల బుల్లయ్య నివాసంలో స్వేచ్ఛ ఎడ్యుకేషన్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు కొనకళ్ల మాట్లాడుతూ, మచిలీపట్నానికి చెందిన షేక్ రఫీ మరియు ఆయన స్నేహితులు కలిసి సమాజ సేవే లక్ష్యంగా స్వచ్ఛంద సేవా సంస్థను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. మచిలీపట్నం, పరిసర ప్రాంతాల్లో ఆకలితో బాధపడుతున్న పేదలకు ఆహారం అందించడంతో పాటు, తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు విద్యను అందించాలనే సంకల్పంతో ట్రస్ట్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. సమాజంలో ఎంతోమంది పేదలు కనీస ఆహారం, విద్య కోసం ఎదురుచూస్తున్నారని, అలాంటి వారికి అండగా నిలిచేందుకు స్వేచ్ఛ ఎడ్యుకేషన్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ ముందుకు రావడం ఆదర్శప్రాయమని రాష్ట్ర ఉపాధ్యక్షులు కొనకళ్ల తెలిపారు.ట్రస్ట్ ద్వారా చేపట్టే సేవా కార్యక్రమాలు మరింత విస్తరించి, పేదలు మరియు నిరుపేదలకు అండగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, పెద్దలు, ట్రస్ట్ సభ్యులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## మండలాన్ని ప్రగతి పథంలో నడపాలి

### - ఎంపీపీ వేమూరి రజిని కుమారి



ఘంటసాల, శ్రీ వార్త న్యూస్ : మండలాన్ని ప్రగతి పథంలో నడపాలని మండలాధ్యక్షురాలు వేమూరి రజిని కుమారి పేర్కొన్నారు. మండల కేంద్రమైన ఘంటసాల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అధ్యక్షురాలు వేమూరి రజిని కుమారి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు. ఎంపీడీవో సుబ్బారావు మాట్లాడుతూ సెప్టెంబర్ 24 తో జడ్పిటిసి ఎంపీటీసీలు గడువు ముగియడంతో చివరి సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఏవో అనూష మాట్లాడుతూ ఎల్ ని నో ప్రభావంతో రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఆరుతడి పంటలు వేసుకోవాలని



ఎల్ ని నో ప్రభావం చాలా ఎక్కువగా ఉంటుందని రైతులు జాగ్రత్త వహించాలని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా జడ్పిటిసి తుమ్మల మురళీకృష్ణ, ఎంపీపీ, ఎంపీటీసీలను వైస్ ఎంపీపీలు మాదెం నాగరాజు, కుంపటి నాగేంద్రబాబు, మాజీ సర్పంచులను శాలువా, బొకేలతో సన్మానించారు. తహసిల్దార్ బి విజయప్రసాద్, ఈవోపీఆర్డీలు కే వెంకటేశ్వరరావు, యార్లగడ్డ శివరాంప్రసాద్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## నారాయణ స్కూల్ లో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవం



మచిలీపట్నం శ్రీవార్త న్యూస్: స్థానిక శిడింబి అగ్రహారంలోని నారాయణ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో తెలుగు భాషా దినోత్సవం మరియు జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. వ్యావహారిక భాషోద్యమకారుడు గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ వేడుకల్లో విద్యార్థులు తెలుగు భాషా ప్రాశస్త్యాన్ని చాటుతూ సాంస్కృతిక ప్రదర్శనలు, క్రీడా పోటీలతో సందడి చేశారు.క్లస్టర్ ప్రిన్సిపాల్ ఎస్. శ్రీనివాస్ ఆదేశానుసారం, ప్రిన్సిపాల్ సి.హెచ్. సాయి సుధీర్ అధ్యక్షతన తెలుగు ఉపాధ్యాయుల పర్యవేక్షణలో ఈ కార్యక్రమం



నిర్వహించబడింది.ముందుగా జరిగిన సభలో తెలుగు ఉపాధ్యాయులు పరసా రాము మాట్లాడుతూ, పండితుల కబంధ హస్తాల నుండి గ్రాంథిక రూపంలో ఉన్న తెలుగు భాషకు విముక్తి కలిగించి, సామాన్యులకు చేరువ చేసిన మహనీయుడు గిడుగు వెంకట రామమూర్తి. ఆయన చేసిన వ్యావహారిక భాషా ఉద్యమం తెలుగు జాతికి దిక్సూచి" అని గిడుగు గొప్పదనాన్ని, తెలుగు భాష ఔన్నత్యాన్ని, నేటి భాష స్థితిగతులను వివరించారు.అనంతరం ప్రిన్సిపాల్ సి.హెచ్. సాయి సుధీర్ చేతుల మీదుగా తెలుగు ఉపాధ్యాయులు ఎం. వెంకటేశ్వరమ్మ, మెహర్ స్వాతి, వనజలను ఘనంగా సన్మానించారు. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన చేతిరాత, వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థులు తెలుగు భాష గొప్పతనాన్ని తెలిపే పాటలు ఆలపించి, నృత్య ప్రదర్శనలతో అలరించారు.భాషా దినోత్సవ వేడుకల అనంతరం, చారిత్రక నోబుల్ కళాశాల క్రీడా ప్రాంగణంలో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు జరిగాయి. పి.ఈ.టి. విజయ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వివిధ క్రీడా పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని క్రీడానందం పొందారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ అకడమిక్ డీన్ జె. భవీంద్ర, టెన్త్ క్లాస్ ఇంచార్జి పరసా రాము, ఇ-చాంప్స్ వైస్ ప్రిన్సిపాల్ ఎం. దివ్యవాణి, ఇ-కిడ్స్ వైస్ ప్రిన్సిపాల్ డి. చందన, ఏ.ఓ. వి. రవి కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల విద్యా ప్రమాణాల మెరుగుదలకు వాలంటీర్ల సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### మండల ప్రత్యేక అధికారులు, ఎంఈఓలకు జిల్లా కలెక్టర్ డీకే బాలాజి ఆదేశాలు



మచిలీపట్నం శ్రీవార్త న్యూస్ : ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు వెనుకబడిన విద్యార్థులకు బోధన అందిస్తున్న వాలంటీర్ల సేవలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ నగరంలోని తన క్యాంపు కార్యాలయం నుంచి మండల ప్రత్యేక అధికారులు, మండల విద్యాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల అభ్యసనా స్థాయిలను మెరుగుపరిచేందుకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు.విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు ఆశించిన స్థాయిలో లేని ప్రాంతాలను గుర్తించి, వారికి మెరుగైన బోధన అందించేందుకు నియమించిన వాలంటీర్లతో మండల ప్రత్యేక అధికారులు, ఎంఈఓలు సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. వాలంటీర్లు విద్యార్థులకు ఏ విధంగా బోధిస్తున్నారు, వారి అభ్యసనా సామర్థ్యాల్లో ఎలాంటి పురోగతి కనిపిస్తోంది తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఆదేశించారు.మండల ప్రత్యేక అధికారులు, ఎంఈఓలు సంబంధిత పాఠశాలలు, గ్రామాలు సందర్శించడంతో పాటు అవసరమైన సందర్భాల్లో వాలంటీర్లను సంప్రదించి, వారి బోధనా విధానాన్ని తెలుసుకోవాలని సూచించారు. విద్యార్థులకు నిరంతరంగా మార్గదర్శకత్వం అందిస్తూ, వారి విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ప్రాథమిక దశలోనే విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు, వాలంటీర్లు, విద్యాశాఖ అధికారులు సమష్టిగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.టెలికాన్ఫరెన్స్‌లో జిల్లా విద్యాశాఖ అధికారి యువి సుబ్బారావు, మండల ప్రత్యేక అధికారులు, మండల విద్యాధికారులు పాల్గొన్నారు.

# సుందరేశ్వర స్వామి ఆలయ పురాణ కథనం

స్వయంభూ సుందరేశ్వర స్వామి
మసాలా గుండుగా ఉన్న స్వామి
గోపయ్య స్వామికి అమ్మవారు
మసాలా గుండు వృత్తాంతం చెప్పింది.
ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు





జమ్మలమడుగు,శ్రీ వార్త ప్రత్యేక ప్రతినిధి : కడపజిల్లా జమ్మలమడుగు మండలంలోని పెద దశీడ్లూరు గ్రామంలో 5 వేల



ఏళ్ళ నాటి కన్యతీర్థం అనే పుణ్యక్షేత్రం ఉంది. బాలా త్రిపుర సుందరీ దేవి రాక్షస సంహారానికి భూమినుండి 40 అడుగుల పైకి వచ్చింది. అమ్మవారి స్వయంభూ కాగా శ్రీ సుందరేశ్వర స్వామి వారు కూడా స్వయంభూ

సుందరేశ్వర స్వామి ఆలయ పురాణ కథనం

కన్యతీర్థం పుణ్య క్షేత్రానికి దాదాపు 10 కి.మీ. దూరంలో గండికోట ఉన్నది. మైలవరం డ్యామ్, అగస్తేశ్వరాలయం, సెలయేర్లు, కొండలు, కోనలు, పచ్చని వృక్షాలతో ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుంది.ఇక్కడ ఒక చోట ఒక రాయిని మసాలా గుండుగా ఉపయోగించేవారు. ఒకసారి రుబ్బురోలుగా పిడి కొడదామని వారు ప్రయత్నించగా ఈ రాయి నుండి మంటలు రావడంతో పిడి కొట్టకుండా ఆపివేశారు. ఈ రాయి శివ స్వరూపం అని ఎవరికి తెలియదు. బాలా త్రిపుర సుందరీ దేవి బ్రహ్మశ్రీ గోపయ్య స్వామి అనువారికి కలలో కనిపించింది. తన ఆలయానికి సమీపంలో గండిగుంటలో ఒక శివలింగం ఉంది. అది మసాలా గుండుగా వాడుతున్నారని దానిని తీసుకొనివచ్చి తన ఆలయం ప్రక్కనే ప్రతిష్టించాలని అమ్మవారు ఆదేశించింది. దీనితో ఆయన గండిపేటకు వెళ్ళి పరిశీలించగా తనకు అమ్మవారు కలలో కనపడి చెప్పినవిధంగా మసాలగుండు కనపడింది. తనకు అమ్మవారు కలలో కనబడి చెప్పిన వృత్తాంతాన్ని ఆయన వారికి చెప్పగా ఈ రాయిని ప్రతిష్టించేందుకు వారు అంగీకరించారు. గోపయ్య స్వామితో ఆ రాయిని తీసుకొనివచ్చి అమ్మవారి ప్రక్కనే శివలింగంగా ప్రతిష్టించారు. ఈ విధంగా అమ్మవారు అయ్యవారు ఒకే చోటకు చేరి పూజలందుకుంటున్నారు.

ఆలయ పునరుద్ధరణ

పరరాజుల దండయాత్రలతో ధ్వంసమైన ఈశ్వర ఆలయాల ఉద్ధరణకు 1954 లో శివభారత గ్రంథకర్త గడియారం వేంకట శాస్త్రి, బ్రహ్మశ్రీ గోపయ్య స్వామితో కలిసి ఆలయ అభివృద్ధికి కృషి చేశారు. అప్పటి నుండి కన్యతీర్థం పుణ్యక్షేత్రంలో స్వయంభూ శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి, శ్రీ సుందరేశ్వర స్వామి వారి స్వయంభూ విగ్రహం, శివలింగం ప్రపంచ స్థాయి గుర్తింపు పొందాయి. ఇక్కడ వినాయక స్వామి, కార్తికేయుడు, ఎదురుగా నవగ్రహాలు, ఎడమ వైపున శ్రీ సత్యనారాయణ స్వామి, ఆలయం ముందు అభయాంజనేయ స్వామి వారు, నాగుల పుట్ట, కాదంబరి దేవి విగ్రహం ఉంది. ఇక్కడకు జమ్మలమడుగు, ప్రొద్దుటూరు ఆర్టీసీ డిపోలనుండి బస్సులు నడుపుతున్నారు.

(ముగింపు...ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు, ఆధ్యాత్మిక సేవకులు)


# సుందరేశ్వర స్వామి ఆలయ పురాణ కథనం

స్వయంభూ సుందరేశ్వర స్వామి
మసాలా గుండుగా ఉన్న స్వామి
గోపయ్య స్వామికి అమ్మవారు
మసాలా గుండు వృత్తాంతం చెప్పింది.
(ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు)









జమ్మలమడుగు శ్రీ వార్త ప్రత్యేక ప్రతినిధి : కడపజిల్లా జమ్మలమడుగు మండలంలోని పెద దశీడ్లూరు గ్రామంలో 5 వేల ఏళ్ళ నాటి కన్యతీర్థం అనే పుణ్యక్షేత్రం ఉంది. బాలా త్రిపుర సుందరీ దేవి రాక్షస సంహారానికి భూమినుండి 40 అడుగుల పైకి వచ్చింది. అమ్మవారి స్వయంభూ కాగా శ్రీ సుందరేశ్వర స్వామి వారు కూడా స్వయంభూ

సుందరేశ్వర స్వామి ఆలయ పురాణ కథనం

కన్యతీర్థం పుణ్య క్షేత్రానికి దాదాపు 10 కి.మీ. దూరంలో గండికోట ఉన్నది. మైలవరం డ్యామ్, అగస్తేశ్వరాలయం, సెలయేర్లు, కొండలు, కోనలు, పచ్చని వృక్షాలతో ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుంది.ఇక్కడ ఒక చోట ఒక రాయిని మసాలా గుండుగా ఉపయోగించేవారు. ఒకసారి రుబ్బురోలుగా పిడి కొడదామని వారు ప్రయత్నించగా ఈ రాయి నుండి మంటలు రావడంతో పిడి కొట్టకుండా ఆపివేశారు. ఈ రాయి శివ స్వరూపం అని ఎవరికి తెలియదు. బాలా త్రిపుర సుందరీ దేవి బ్రహ్మశ్రీ గోపయ్య స్వామి అనువారికి కలలో కనిపించింది. తన ఆలయానికి సమీపంలో గండిగుంటలో ఒక శివలింగం ఉంది. అది మసాలా గుండుగా వాడుతున్నారని దానిని తీసుకొనివచ్చి తన ఆలయం ప్రక్కనే ప్రతిష్టించాలని అమ్మవారు ఆదేశించింది. దీనితో ఆయన గండిపేటకు వెళ్ళి పరిశీలించగా తనకు అమ్మవారు కలలో కనపడి చెప్పినవిధంగా మసాలగుండు కనపడింది. తనకు అమ్మవారు కలలో కనబడి చెప్పిన వృత్తాంతాన్ని ఆయన వారికి చెప్పగా ఈ రాయిని ప్రతిష్టించేందుకు వారు అంగీకరించారు. గోపయ్య స్వామితో ఆ రాయిని తీసుకొనివచ్చి అమ్మవారి ప్రక్కనే శివలింగంగా ప్రతిష్టించారు. ఈ విధంగా అమ్మవారు అయ్యవారు ఒకే చోటకు చేరి పూజలందుకుంటున్నారు.

ఆలయ పునరుద్ధరణ

పరరాజుల దండయాత్రలతో ధ్వంసమైన ఈశ్వర ఆలయాల ఉద్ధరణకు 1954 లో శివభారత గ్రంథకర్త గడియారం వేంకట శాస్త్రి, బ్రహ్మశ్రీ గోపయ్య స్వామితో కలిసి ఆలయ అభివృద్ధికి కృషి చేశారు. అప్పటి నుండి కన్యతీర్థం పుణ్యక్షేత్రంలో స్వయంభూ శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి, శ్రీ సుందరేశ్వర స్వామి వారి స్వయంభూ విగ్రహం, శివలింగం ప్రపంచ స్థాయి గుర్తింపు పొందాయి. ఇక్కడ వినాయక స్వామి, కార్తికేయుడు, ఎదురుగా నవగ్రహాలు, ఎడమ వైపున శ్రీ సత్యనారాయణ స్వామి, ఆలయం ముందు అభయాంజనేయ స్వామి వారు, నాగుల పుట్ట, కాదంబరి దేవి విగ్రహం ఉంది. ఇక్కడకు జమ్మలమడుగు, ప్రొద్దుటూరు ఆర్టీసీ డిపోలనుండి బస్సులు నడుపుతున్నారు.

**(ముగింపు...ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు, ఆధ్యాత్మిక సేవకులు)**


## తెలుగు భాషా వికాసానికి గిడుగు రామమూర్తి సేవలు చిరస్మరణీయం

### తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా గిడుగు వెంకట రామమూర్తికి జిల్లా కలెక్టర్ డీకే బాలాజి నివాళులు



మచిలీపట్నశ్రీ శ్రీవార్త న్యూస్: తెలుగు వాడుక భాషోద్యమానికి ఆద్యుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి గిడుగు వెంకట రామమూర్తి తెలుగు భాషా వికాసానికి అందించిన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి పేర్కొన్నారు.గిడుగు వెంకట రామమూర్తి జయంతిని పురస్కరించుకుని శనివారం కలెక్టరేట్లోని పీజీఆర్ఎస్ సమావేశపు మందిరంలో ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలుగు భాష అభివృద్ధి, వ్యాప్తికి గిడుగు రామమూర్తి చేసిన కృషి తరతరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆయన జయంతిని పురస్కరించుకుని ప్రతి ఏటా నిర్వహించే తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ జిల్లా కలెక్టర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఇన్చార్జి డిఆర్ఓ ఎస్ పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

## అడ్డుగా ఇసుక గుట్టలతో ఇబ్బంది పడుతున్న ప్రజలు



అవనిగడ్డ ఆగస్టు 29 శ్రీ వార్త: రోడ్డుకి అడ్డుగా ఇసుక గుట్టలు పోయడంతో ప్రజలు విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. అవనిగడ్డ అశ్వరావు పాలెం రహదారిలోని లంకమ్మమాన్యం సమీపంలోని నాగాయలంక ప్రధాన పంట కాలువ వంతెనపై ఇసుక గుట్టలు డంపింగ్ చేయడంతో విద్యార్థులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత వారం రోజులుగా ఇసుకగుట్ట అడ్డంగా ఉండడంతో శనివారం విద్యార్థులు ఇరువురు సైకిల్ పై వస్తూ పడిపోవడంతో అసహనానికి గురయ్యారు. వంతెన పై ఇసుక గుట్టలు వెంటనే తరలించి వంతెనపై ఇసుక గుట్టలు డంపింగ్ చేయకుండా అధికారులు చర్యలు తీసుకొని ఏ విధమైన ప్రమాదాలు జరగకుండా కాపాడాలని అవనిగడ్డ అశ్వరావు పాలెం రహదారిపై ప్రయాణించే ప్రజలు కోరుతున్నారు,

## హరికృష్ణకు ఘన నివాళులు



అవనిగడ్డ ఆగస్టు 29 శ్రీవార్త: అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్వర్గీయ నందమూరి హరికృష్ణ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం ఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు నందమూరి హరికృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగానివాళులర్పించారు.ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ.. నందమూరి హరికృష్ణ తెలుగుదేశం పార్టీకి అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ సమయంలో చైతన్య రథసారథిగా వ్యవహరిస్తూ స్వర్గీయ నందమూరి తారక రామారావును ప్రజల్లోకి తీసుకెళ్లడంతో హరికృష్ణ కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు.. సినీ రంగంలోనే కాకుండా రాజకీయ రంగంలోనూ తనదైన ముద్ర వేసుకున్నారని పేర్కొన్నారు.ఎన్టీఆర్ చేపట్టిన చైతన్య రథయాత్రలో హరికృష్ణ చూపిన అంకితభావం, పట్టుదల, ప్రజలతో మమేకమైన తీరు పార్టీ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించాయని తెలిపారు. పార్టీ కార్యకర్తలకు అండగా నిలుస్తూ, ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసిన నందమూరి హరికృష్ణ సేవలను పార్టీ శ్రేణులు ఎప్పటికీ స్మరించుకుంటాయని తెలిపారు.నందమూరి హరికృష్ణ ఆశయాలు, ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని నాయకులు పేర్కొన్నారు. పార్టీ కార్యాలయంలో స్వర్గీయ నందమూరి హరికృష్ణ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం ఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు నందమూరి హరికృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగానివాళులర్పించారు.ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ.. నందమూరి హరికృష్ణ తెలుగుదేశం పార్టీకి అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ సమయంలో చైతన్య రథసారథిగా వ్యవహరిస్తూ స్వర్గీయ నందమూరి తారక రామారావును ప్రజల్లోకి తీసుకెళ్లడంతో హరికృష్ణ కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు.. సినీ రంగంలోనే కాకుండా రాజకీయ రంగంలోనూ తనదైన ముద్ర వేసుకున్నారని పేర్కొన్నారు.ఎన్టీఆర్ చేపట్టిన చైతన్య రథయాత్రలో హరికృష్ణ చూపిన అంకితభావం, పట్టుదల, ప్రజలతో మమేకమైన తీరు పార్టీ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించాయని తెలిపారు. పార్టీ కార్యకర్తలకు అండగా నిలుస్తూ, ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసిన నందమూరి హరికృష్ణ సేవలను పార్టీ శ్రేణులు ఎప్పటికీ స్మరించుకుంటాయని తెలిపారు.నందమూరి హరికృష్ణ ఆశయాలు, ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని నాయకులు పేర్కొన్నారు.

## 2027 వరల్డ్ కప్ గెలిచి రిటైర్ అవుతా..!

# స్టార్ క్రికెటర్ సంచలన ప్రకటన

**దక్షిణాఫ్రికా స్టార్ బ్యాటర్ డేవిడ్ మిల్లర్ 2027 వన్డే ప్రపంచకప్‌ను సొంతగడ్డపై గెలిచి కెరీర్‌కు ఘనంగా వీడ్కోలు పలకాలని కోరుకుంటున్నాడు. జట్టులో చోటు ఖాయమని చెప్పలేమని, అప్పటివరకు అత్యుత్తమ ప్రదర్శన చేయడమే తన లక్ష్యమని తెలిపాడు. ఒత్తిడిలో సాధించిన రెండు సెంచరీలు తన కెరీర్‌లో ప్రత్యేకమని మిల్లర్ పేర్కొన్నాడు.**




దక్షిణాఫ్రికా స్టార్ మిడిల్‌ఆర్డర్ బ్యాటర్ డేవిడ్ మిల్లర్ తన కెరీర్‌కు ప్రపంచకప్ విజయంతో ముగింపు పలకాలని బలమైన కోరికను వ్యక్తం చేశాడు. 2027లో స్వదేశంలో జరిగే ఐసీసీ వన్డే ప్రపంచకప్‌లో దక్షిణాఫ్రికా తరఫున ఆడి, జట్టుకు ట్రోఫీ అందించడమే తన ప్రధాన లక్ష్యమని మిల్లర్ వెల్లడించాడు. 2027 అక్టోబర్ 4 నుంచి నవంబర్ 21 వరకు దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా వేదికలుగా ప్రపంచకప్ జరగనుంది. దక్షిణాఫ్రికా ఇప్పటివరకు వన్డే ప్రపంచకప్‌ను గెలవలేదు. 2023 ప్రపంచకప్‌లో సెమీఫైనల్ వరకు వెళ్లిన ప్రొటీస్ జట్టు.. కోల్‌కతాలో జరిగిన కీలక మ్యాచ్‌లో ఆస్ట్రేలియా చేతిలో ఓటమిపాలైంది. ఈ నేపథ్యంలో 2027 ప్రపంచకప్ తనకు ఎంతో ప్రత్యేకమని మిల్లర్ చెప్పాడు. కెరీర్ చివరి దశలో ఒక ప్రపంచకప్ ట్రోఫీని అందుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపాడు. అయితే జట్టులో తన స్థానం ఇప్పుడే ఖాయమని చెప్పలేమని, అప్పటివరకు అత్యుత్తమ ప్రదర్శన చేస్తూ జట్టులో చోటు సంపాదించడమే తన లక్ష్యమని స్పష్టం చేశాడు. మిడిల్‌ఆర్డర్‌లో బ్యాటింగ్ చేస్తూ క్లిష్ట పరిస్థితుల్లో మ్యాచ్‌లను ముగించడం తన కెరీర్‌లో అత్యంత గర్వకారణమైన అంశమని మిల్లర్ పేర్కొన్నాడు. ముఖ్యంగా లక్ష్య ఛేదనల్లో ఒత్తిడిని ఎదుర్కొంటూ మ్యాచ్‌ను ఫినిష్ చేయడం తనకు ఎంతో ఇష్టమని చెప్పాడు. ఈ నైపుణ్యాన్ని సాధించడానికి ఎన్నో సంవత్సరాల అనుభవం అవసరమైందని వెల్లడించాడు. ఇటీవల ది హండ్రెడ్ 2026లో సదరన్ బ్రేవ్ తరఫున మిల్లర్ ఎనిమిది మ్యాచ్‌ల్లో 166 పరుగులు చేశాడు. తన ఫామ్‌ను కొనసాగిస్తూ 2027 ప్రపంచకప్ జట్టులో చోటు దక్కించుకోవాలని చూస్తున్నాడు. తన కెరీర్‌లో అత్యంత ఇష్టమైన ఐపీఎల్ జ్ఞాపకంగా 2022లో గుజరాత్ టైటాన్స్‌తో కలిసి సాధించిన టైటిల్ విజయాన్ని మిల్లర్ గుర్తుచేసుకున్నాడు. అలాగే ఒత్తిడిలో సాధించిన రెండు సెంచరీలను తన అత్యుత్తమ ఇన్నింగ్స్‌లుగా పేర్కొన్నాడు. ఆర్సీబీపై 101 పరుగులు, ఆస్ట్రేలియాపై దర్బన్‌లో సాధించిన 118 నాటౌట్ తనకు ఎప్పటికీ ప్రత్యేకమని చెప్పాడు. ఇప్పుడు ఆ అనుభవాన్నంతా ఉపయోగించి సొంతగడ్డపై దక్షిణాఫ్రికాకు తొలి వన్డే ప్రపంచకప్ అందించాలనే కలతో మిల్లర్ ముందుకు సాగుతున్నాడు.

## గిల్ తప్పిదాలే మ్యాచ్ డ్రాకు కారణమా?..

# టెస్ట్ డ్రాపై విరుచుకుపడ్డ మాజీ క్రికెటర్

**టెస్టు ఐదో రోజు పిచ్ స్పిన్నర్లకు ఎంతో అనుకూలించినప్పటికీ, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ సరైన వ్యూహాలు అమలు చేయలేకపోయాడని కైఫ్ అభిప్రాయపడ్డాడు. గిల్ ఇంకా కెప్టెన్‌గా ఫినిష్డ్ ప్రొడక్ట్ కాదని, అనుభవంతో మాత్రమే అతడి నాయకత్వ పటిమ పెరుగుతుందని వ్యాఖ్యానించాడు.**

శ్రీలంకతో కొలంబో వేదికగా జరిగిన రెండో టెస్టు మ్యాచ్ గెలిచే అవకాశం ఉన్నప్పటికీ డ్రాగా ముగియడంపై టీమిండియా మాజీ ఆటగాడు మహమ్మద్ కైఫ్ తన యూట్యూబ్ ఛానెల్‌లో స్పందించాడు. టెస్టు ఐదో రోజు పిచ్ స్పిన్నర్లకు ఎంతో అనుకూలించినప్పటికీ, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ సరైన వ్యూహాలు అమలు చేయలేకపోయాడని కైఫ్ అభిప్రాయపడ్డాడు. గిల్ ఇంకా కెప్టెన్‌గా ఫినిష్డ్ ప్రొడక్ట్ కాదని, అనుభవంతో మాత్రమే అతడి నాయకత్వ పటిమ పెరుగుతుందని వ్యాఖ్యానించాడు. మ్యాచ్‌లో బౌలర్లకు కేవలం ఒక్క ఓవర్ స్పెల్ మాత్రమే ఇచ్చి మార్చేయడం లాంటి నిర్ణయాలు బౌలర్ల లయను, ప్రత్యర్థిపై ఒత్తిడిని దెబ్బతీశాయని విమర్శించాడు. ఐదో రోజు పిచ్‌పై మంచి టర్న్ లభిస్తున్న తరుణంలో భారత జట్టు మరింత ఆక్రమణత్మకంగా ఫీల్డ్ సెట్ చేసి ఉండాల్సిందని కైఫ్ అభిప్రాయపడ్డాడు. శ్రీలంక రెండో ఇన్నింగ్స్‌లో భారత బౌలర్లు కేవలం 3 వికెట్లు మాత్రమే తీయగలగడం అభిమానులను తీవ్రంగా నిరాశపరిచిందని అన్నాడు. ఈ క్రమంలో మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీని కైఫ్ గుర్తు చేసుకున్నాడు. మైదానంలో వికెట్లు పడని సమయంలో విరాట్ కోహ్లీ చూపే అగ్రెషన్, ఎనర్జీ జట్టులో కొత్త ఉత్సాహాన్ని నింపుతాయని, కొలంబో టెస్టు చివరి రోజు భారత ఆటగాళ్ల బాడీ లాంగ్వేజ్‌లో ఆ కసి కనిపించలేదని పేర్కొన్నాడు. శ్రీలంక యంగ్ బ్యాటర్ సోనాల్ దినుషా రెండు ఇన్నింగ్స్‌లలోనూ సెంచరీలతో చెలరేగడంపై కైఫ్ ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. గాల్ టెస్టులో కూడా సెంచరీ చేసిన దినుషాపై భారత బౌలర్లు ఎలాంటి ప్రత్యేక వ్యూహం లేకుండా బరిలోకి దిగినట్లు అనిపించిందని అన్నాడు. అతడికి ఫుల్ లెంగ్త్ బంతులు వేయకుండా నిరంతరం షార్ట్ బాల్స్ వేసి పరుగులు సమర్పించుకున్నారని, పక్కా ప్లానింగ్, రీసెర్చ్ లేకపోవడం వల్లే దినుషాను ఔట్ చేయలేకపోయారని అసంతృప్తి వ్యక్తం చేశాడు. అయితే శ్రీలంకకు ఫాలోఆన్ ఇవ్వాలనే గిల్ నిర్ణయాన్ని మాత్రం కైఫ్ సమర్థించాడు. ఎన్ని లోపాలు ఉన్నప్పటికీ ఈ సిరీస్ నుంచి భారత్‌కు దక్కిన అతిపెద్ద పాజిటివ్ అంశం ధ్రువ్ జురెల్ సెంచరీ అని కైఫ్ కొనియాడాడు. గాల్ టెస్టులో లభించిన శుభారంభాన్ని పెద్ద ఇన్నింగ్స్‌గా మలచలేకపోయిన జురెల్, కొలంబోలో ఒత్తిడిని జయించి అద్భుతమైన సెంచరీ సాధించాడని మెచ్చుకున్నాడు. జురెల్ సాంకేతికంగా ఎంతో పరిణతి చెందిన బ్యాటర్ అని, ఒత్తిడిలో ఎలా ఆడాలో నిరూపించుకున్నాడని కైఫ్ ప్రశంసించాడు. ఏది ఏమైనా ఈ డ్రా మ్యాచ్ నుంచి గిల్ కెప్టెన్సీ, బౌలింగ్ ప్లానింగ్ విషయంలో ఎన్నో పాఠాలు నేర్చుకోవాల్సి ఉందన్నాడు.




## ఎలా అనుమతిస్తారు? సంజయ్ బంగర్ కుమార్తెపై విమర్శలు!

టీమిండియా మాజీ క్రికెటర్ సంజయ్ బంగర్ కుమార్తె అనయా బంగర్ తమ దేశం తరఫున క్రికెట్ ఆడేందుకు క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ) అనుమతి ఇచ్చిన సంగతి తెలిసిందే. ట్రాన్స్‌జెండర్ పాలసీ కింద అనయా బంగర్ తన టెస్టోస్టిరాన్ లెవెల్స్‌కు సంబంధించి రిపోర్ట్స్ పంపిస్తే ఎలైట్ క్రికెట్ ఆడడంతో పాటు మహిళల బిగ్‌బాష్ ఆడేందుకు అనుమతిస్తామని సీఏ ఒక ప్రకటన విడుదల చేసింది. తాజాగా క్రికెట్ ఆస్ట్రేలియాపై సౌతాఫ్రికా స్టార్ ఆల్‌రౌండర్ మారిజనే కాప్ బహిరంగంగా విమర్శలు వ్యక్తం చేసింది. "ట్రాన్స్‌జెండర్ అథ్లెట్‌గా అనయా బంగర్ క్రికెట్ ఆడేందుకు అనుమతించొద్దు. ఈ విషయంలో క్రికెట్ ఆస్ట్రేలియా అవలంబిస్తున్న వైఖరి పట్ల నేను తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నా. అనయా బంగర్ మహిళా క్రికెటర్ ఎంతమాత్రం కాదు. ఆమె ఒక ట్రాన్స్‌జెండర్ అథ్లెట్. ఇది పూర్తిగా హాస్యాస్పదం. ఆమె క్రికెట్ ఆడేందుకు క్రికెట్ ఆస్ట్రేలియా అనుమతించొద్దని బహిరంగంగా పేర్కొంటున్నా" అని ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో రాసుకొచ్చింది. ఇక భారత మాజీ క్రికెటర్, కోచ్ అయిన సంజయ్ బంగర్ కుమార్తె అనయా బంగర్, ఈ ఏడాది మార్చిలో లింగ నిర్ధారణ శస్త్రచికిత్స చేయించుకుంది. అనయా బంగర్‌కు అవకాశం ఇవ్వాలనే ఉద్దేశంతో క్రికెట్ ఆస్ట్రేలియా ఎలైట్ క్రికెట్‌లో ట్రాన్స్‌జెండర్, లింగ వైవిధ్య క్రీడాకారుల చేరిక విధానంలో అనయా బంగర్‌కు తమ దేశం తరఫున క్రికెట్ ఆడేందుకు అనుమతి కల్పిస్తున్నట్లు తెలిపింది. క్రికెట్ ఆస్ట్రేలియా ఎలైట్ క్రికెట్‌లో ట్రాన్స్‌జెండర్, లింగ వైవిధ్య ఆటగాళ్ల విధానం ప్రకారం, సదరు ప్లేయర్ అర్హత పొందాలంటే ఒక ఆటగాడి సీరం టెస్టోస్టెరాన్ కనీసం 12 నెలల పాటు 10 ఎన్‌శీశ్రీ/రా (నానోమోల్స్ పర్ లీటర్) కంటే తక్కువగా ఉండాలి. ఒకవేళ తాము కోరిన విధంగా ఆమె చేయించుకున్న పరీక్షల్లో రిపోర్ట్స్ అన్నీ అనుకూలంగా ఉంటే 2027 మార్చి నుంచి ఆస్ట్రేలియా ఎలైట్ స్థాయిలో క్రికెట్ ఆడేందుకు అనయా బంగర్‌కు అర్హత లభిస్తుంది అని క్రికెట్ ఆస్ట్రేలియా పేర్కొంది. కాగా జాక్వి పాట్రిడ్జ్ (జూా, హెడ్ ఆఫ్ ఇంటిగ్రిటీ), ఎమిలీ యేట్స్ (జూా, ఇంటిగ్రిటీ పార్టనర్, లీగల్), పీటర్ రోచ్ (జూా హెడ్ ఆఫ్ షెడ్యూలింగ్, ఆపరేషన్స్ అండ్ డొమెస్టిక్ క్రికెట్), డాక్టర్ పీటర్ హార్కోర్ట్ (జూా, యాంటీ-డోపింగ్ మెడికల్ ఆఫీసర్), డాక్టర్ పిప్ ఇంగే (జూా టీమ్ డాక్టర్)లతో కూడిన నిపుణుల ప్యానెల్ అనయా బంగర్ కేసుపై దృష్టి సారించి, మెడికల్ రిపోర్ట్స్ క్షుణ్ణంగా పరిశీలించనున్నారు. ఇదే విషయంపై అనయా బంగర్ స్పందిస్తూ.. "అర్హత అనేది ఎంపిక కాదు. ట్రాన్స్‌జెండర్లకు ఎక్కడా ఆడే వీలు లేని సమయంలో క్రికెట్ ఆస్ట్రేలియా నాకు ఒక అవకాశాన్ని ఇచ్చింది. అంతమాత్రానా నాకు జట్టులో స్థానం లభించినట్లు కాదని గుర్తుంచుకోండి. వాళ్లు పెట్టిన షరతులన్నీ అంగీకరించడంతో పాటు టెస్టుల్లో అనుకూల ఫలితాలు వస్తేనే నేను విజయవంతమైనట్లుగా భావిస్తాను. అన్నీ సక్రమంగా జరిగి ఎంపికైనా గెలుపు సాధించినట్లు కాదు. స్థానం నిలబెట్టుకోవాలంటే నేను ఇంకా శిక్షణ పొందాలి, పోటీ పడాలి, రాణించాలి. ఒక క్రికెటర్‌గా నాకంటూ ప్రత్యేక గుర్తింపు ఉండాలని నేను కోరుకుంటున్నా" అని చెప్పుకొచ్చింది.



## లార్డ్స్ టెస్ట్ మధ్యలో ఇమ్రాన్ కుమారుల ఇంటర్వ్యూ బహిష్కరిస్తామని PCB వార్నింగ్? అసలేం జరిగిందంటే?

**లంచ్ బ్రేక్‌లో ఇమ్రాన్ కుమారుల ఇంటర్వ్యూ ప్రసారం చేసిన స్కై స్పోర్ట్స్- తండ్రి ఆరోగ్యంపై తీవ్ర ఆరోపణలు చేసిన కాసిమ్, సులేమాన్- ఇంటర్వ్యూ వద్దంటూ ముందే అభ్యంతరం తెలిపిన PCB**



ఇంగ్లండ్, పాకిస్థాన్ మధ్య లార్డ్స్‌లో జరుగుతున్న రెండో టెస్టు తొలి రోజు అనుకోని ఘటన చోటు చేసుకుంది. ఖఖలో మ్యాచ్ ప్రసారం చేస్తున్న స్కై స్పోర్ట్స్ లంచ్ బ్రేక్‌లో పాకిస్థాన్ మాజీ కెప్టెన్ ఇమ్రాన్ ఖాన్ కుమారులు కాసిమ్, సులేమాన్‌ల ఇంటర్వ్యూను చూపించింది. మాజీ ఇంగ్లండ్ కెప్టెన్ మైకేల్ అథర్టన్ వారితో మాట్లాడారు. దాదాపు 18 నిమిషాల పాటు సాగిన ఈ ఇంటర్వ్యూ ప్రసారం కాకుండా రాజదీ ముందే ప్రయత్నించినట్లు రిపోర్ట్స్ వచ్చాయి. అయినా స్కై దాన్ని చూపించడంతో రాజదీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఒక దశలో పాకిస్థాన్ ఆటగాళ్లు లంచ్ తర్వాత మైదానంలోకి వస్తారా లేదా అనే వరకు వెళ్లింది. అసలు ఈ ఇంటర్వ్యూలో ఏముంది? ఎందుకు అంత తీవ్రంగా స్పందించిందనే వివరాల్లోకి వెళితే.

### జైలులో ఇమ్రాన్ ఖాన్

1992లో పాకిస్థాన్‌కు వన్డే ప్రపంచకప్ అందించిన కెప్టెన్ ఇమ్రాన్ ఖాన్ తర్వాత రాజకీయాల్లోకి వచ్చి 2018లో ఆ దేశ ప్రధానమంత్రి అయ్యారు. 2022లో అవిశ్వాస తీర్మానంతో ఆయన ప్రభుత్వం పడిపోయింది. ఆ తర్వాత ఇమ్రాన్‌పై అనేక కేసులు నమోదయ్యాయి. 2023 ఆగస్టు నుంచి ఆయన జైలులో ఉన్నారు. ప్రస్తుతం అతనిపై ఉన్న కేసులో అల్ ఖాదిర్ ట్రస్ట్ కేసు చాలా పెద్దది. ఈ కేసులో అధికారంలో ఉన్నప్పుడు భూమికి సంబంధించిన అక్రమ ప్రయోజనం పొందారనే ఆరోపణలపై 2025 జనవరిలో 14 ఏళ్ల జైలు శిక్ష పడింది. ఇమ్రాన్ మాత్రం తనపై నమోదైన కేసులు రాజకీయ కక్షతో పెట్టినవేనని మొదటి నుంచి చెబుతున్నారు.

### కుమారులు ఏం చెప్పారంటే

లార్డ్స్‌లో అథర్టన్ చేసిన ఇంటర్వ్యూలో కాసిమ్, సులేమాన్ తమ తండ్రి జైలు జీవితం, ఆరోగ్యం గురించి మాట్లాడారు. ఆయనను ఎక్కువసేపు ఒంటరిగా ఉంచుతున్నారని, అవసరమైన వైద్యం సరిగా అందడం లేదని ఆరోపించారు. ఒక కంటిలో చూపు కూడా బాగా తగ్గిందని చెప్పారు. తండ్రి ప్రాణాల విషయంలో తమకు భయంగా ఉందంటూ పాకిస్థాన్ ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు. అయితే ఇమ్రాన్‌కు వైద్యం అందించడం లేదనే ఆరోపణలను పాకిస్థాన్ ప్రభుత్వం ఖండిస్తోంది. జైలులో అవసరమైన సదుపాయాలు, వైద్య సేవలు అందుతున్నాయని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

### జదీకి సమస్య వచ్చింది ఇక్కడే

జదీ ఇంటర్వ్యూ చేసిన వ్యక్తులపై పెద్దగా స్పందించలేదు. కానీ లైవ్ కవరేజ్ మధ్యలో పాకిస్థాన్ ప్రభుత్వంపై ఇలాంటి రాజకీయ ఆరోపణలు ఉన్న ఇంటర్వ్యూను ప్రసారం చేయడంపైనే అభ్యంతరం తెలిపినట్లు తెలుస్తోంది. లంచ్ బ్రేక్‌కు ముందే రాజదీ స్కై స్పోర్ట్స్‌ను సంప్రదించి ఆ ఇంటర్వ్యూ చూపించవద్దని కోరింది. స్కై కొంత ఆలస్యం చేసినా చివరకు పూర్తి ఇంటర్వ్యూను ప్రసారం చేసింది. దీంతో నిరసనగా రెండో సెషన్‌కు ఆటగాళ్లను మైదానంలోకి పంపకుండా ఉండే ఆప్షన్‌ను కూడా రాజదీ పరిశీలించింది. ఒకవేళ ప్రసారం చేస్తే లార్డ్స్ టెస్టులో తమ జట్టును ఉపసంహరించుకుంటామని హెచ్చరించింది. కానీ, 18 నిమిషాల ఆ ఇంటర్వ్యూ ప్రత్యక్ష ప్రసారం కావడం గమనార్హం. చివరకు పాకిస్థాన్ ఆటగాళ్లు మైదానంలోకి వచ్చారు. ఆ తర్వాత స్కై స్పోర్ట్స్‌పై అధికారికంగా ఫిర్యాదు చేసింది. పాకిస్థాన్‌లో మ్యాచ్ టెలికాస్ట్ చేస్తున్న రాుం మాత్రం ఆ ఇంటర్వ్యూ భాగాన్ని ప్రసారం చేయలేదు.

### ఇమ్రాన్ ఆరోగ్యంపై పెరిగిన ఆందోళన

ఇమ్రాన్ ఆరోగ్యం విషయంలో గత కొన్ని రోజులుగా కుటుంబం కోర్టును కూడా ఆశ్రయిస్తోంది. అతడ్ని ఇస్లామాబాద్‌లోని షిఫా ఇంటర్నేషనల్ ఆస్పత్రికి తరలించి వైద్యం అందించాలని పాకిస్థాన్ సుప్రీంకోర్టు ఆగస్టు 18న ఆదేశించింది. అయితే అధికారులు ఆయనను ప్రభుత్వ ఆధ్వర్యంలోని మీూకు తీసుకెళ్లి పరీక్షల తర్వాత తిరిగి జైలుకు పంపించారు. దీనిపై పార్టీ కోర్టు ధిక్కరణ పిటిషన్ వేసింది. మరోవైపు సునీల్ గవాస్కర్, కపిల్ దేవ్, అలన్ బోర్డర్, ఆడమ్ గిల్‌క్రిస్ట్, మైకేల్ అథర్టన్ సహా 22 మంది మాజీ అంతర్జాతీయ కెప్టెన్లు కూడా ఇమ్రాన్‌కు సరైన వైద్యం అందించాలని పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌కు లేఖ రాశారు.

### పాక్ బౌలర్ల జోరు

ఈ వ్యవహారం బయట నడుస్తుండగా లార్డ్స్‌లో పాకిస్థాన్ బౌలర్లు

## గ్రాండ్ చెస్ టూర్ చరిత్ర సృష్టించిన ప్రజ్ఞానంద తొలి భారతీయుడిగా ఘనత

**15-13 తుది స్కోరుతో టైటిల్ సొంతం- తొలి గ్రాండ్ చెస్ టూర్ టైటిల్‌తో పాటు 2 లక్షల డాలర్ల ప్రైజ్‌మనీ- గ్రాండ్ చెస్ టూర్‌ను గెలిచిన తొలి భారతీయుడిగా రికార్డు**




భారత యువ గ్రాండ్‌మాస్టర్ ప్రజ్ఞానంద రమేశ్?బాబు చెస్ ప్రపంచంలో సరికొత్త చరిత్ర సృష్టించాడు. సెయింట్ లూయిస్‌లో గురువారం (స్థానిక కాలమానం ప్రకారం) జరిగిన గ్రాండ్ చెస్ టూర్ ఫైనల్స్‌లో అమెరికా గ్రాండ్‌మాస్టర్ ఫాబియానో కరువానాపై అద్భుతమైన పునరాగమనం చేసి విజయం సాధించాడు. దీంతో తన కెరీర్‌లో తొలి గ్రాండ్ చెస్ టూర్ ఫైనల్స్ టైటిల్‌ను సొంతం చేసుకోవడంతో పాటు, 2 లక్షల డాలర్ల ప్రథమ బహుమతిని కూడా దక్కించుకున్నాడు. ఈ విజయంతో ప్రజ్ఞానంద అరుదైన ఘనత సాధించాడు. చెస్.కామ్ ప్రకారం, గ్రాండ్ చెస్ టూర్ టైటిల్‌ను గెలుచుకున్న తొలి భారతీయుడిగా రికార్డు నెలకొల్పాడు. ఒక దశలో ప్రత్యర్థి కరువానా స్పష్టమైన ఆధిక్యంలో ఉన్నప్పటికీ, ఒత్తిడిని అధిగమించిన ప్రజ్ఞానంద వరుస విజయాలతో మ్యాచ్‌ను తనవైపు తిప్పుకున్నాడు. ర్యాపిడ్ గేమ్‌లలో అద్భుతంగా రాణించి ఆధిక్యంలోకి వచ్చిన అతడు, ఆ తర్వాత బ్లిట్జ్ గేమ్‌లలోనూ కీలక పాయింట్లు సాధించి టైటిల్‌ను ఖాయం చేసుకున్నాడు.

### ఆరు పాయింట్ల వెనుకబడి

ఫైనల్ రోజు ప్రజ్ఞానంద, కరువానా కంటే ఆరు పాయింట్ల వెనుకబడి ప్రారంభించాడు. దీంతో మ్యాచ్‌లో విజయం సాధించాలంటే అతడు ఆరంభం నుంచే దూకుడుగా ఆడాల్సిన పరిస్థితి ఏర్పడింది. అలా త్వరగానే మ్యాచ్?ను తనవైపునకు తిప్పుకున్నాడు. ర్యాపిడ్ విభాగంలో సాధించిన ఈ విజయాలు ప్రజ్ఞానందకు ఎంతో కీలకంగా మారాయి. ప్రత్యర్థిపై ఒత్తిడి పెంచుతూ, తనకు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకున్నాడు. అనంతరం బ్లిట్జ్ గేమ్‌లలో కరువానాను సమం చేశాడు. చివరకు 15-13 తుది స్కోరుతో టైటిల్‌ను కైవసం చేసుకున్నాడు.

### తొలి బ్లిట్జ్‌లో ఉత్కంఠ

మొదటి బ్లిట్జ్ గేమ్‌లో ప్రజ్ఞానందకు గెలిచే అవకాశాలు లభించాయి. అయితే సమయం తక్కువగా ఉన్న సమయంలో చోటుచేసుకున్న గందరగోళంలో అతడు కొంత తడబడ్డాడు. దీంతో అతడి పరిస్థితి కొద్దిసేపు క్షీణించింది. అయినప్పటికీ కరువానా ఆ అవకాశాన్ని పూర్తిగా ఉపయోగించుకోలేకపోయాడు. చివరకు ఆ గేమ్ డ్రాగా ముగిసింది.

### కీమర్‌పైనూ సత్తా

ఇదిలా ఉండగా, జీఎమ్ విన్సెంట్ కీమర్‌తో జరిగిన పోరులోనూ ప్రజ్ఞానంద అద్భుత ప్రదర్శన చేశాడు. మూడో దశలో ఇద్దరూ ఒక్కో విజయం సాధించినప్పటికీ, బ్లిట్జ్‌లో ప్రజ్ఞానంద పూర్తిగా ఆధిపత్యం చెలాయించాడు. వరుసగా నాలుగు గేమ్‌లను గెలుచుకుని, మరో గేమ్ మిగిలి ఉండగానే మ్యాచ్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. చివరకు 18-12 తేడాతో విజయం సాధించాడు.

### క్లాసిక్ గేమ్‌లో ఓటమి

అంతకుముందు బుధవారం జరిగిన క్లాసిక్ గేమ్‌లలో ప్రజ్ఞానందకు కరువానా నుంచి గట్టి సవాల్ ఎదురైంది. తొలి క్లాసిక్ గేమ్‌లో కరువానా చేతిలో 6-0 తేడాతో ఓటమి చవిచూశాడు. దీంతో ప్రజ్ఞానందపై ఒత్తిడి మరింత పెరిగింది. అయితే రెండో క్లాసిక్ గేమ్‌లో అతడు పుంజుకున్నాడు. ఆ గేమ్‌ను 3-3తో డ్రా చేసుకుని మ్యాచ్‌లో నిలిచాడు. అలా ఈ టోర్నీలో టాప్-3 స్థానాల్లో నిలిచిన ప్రజ్ఞానంద గ్రాండ్ చెస్ టూర్ టోర్నీకి నేరుగా అర్హత సాధించి, టైటిల్‌ను కైవసం చేసుకున్నాడు.

### 18 మంది ఖరారు

టోటల్ చెస్ పైలెట్ ప్రపంచ ఛాంపియన్‌షిప్ టూర్ టోర్నీలో ప్రజ్ఞానందతో పాటు భారత స్టార్ ప్లేయర్లు అర్జున్, ఇరిగేశి, వైశాలి పోటీపడుతున్నారు. ఈ ఏడాది నవంబర్ 10న ఆరంభమయ్యే ఈ టోర్నీలో మొత్తం 24 మంది ప్లేయర్లు ఆడనుండగా, ఇప్పటిదాకా 18 మంది ఖరారయ్యారు. బ్లిట్జ్, ర్యాపిడ్, ఫాస్ట్ క్లాసికల్ ఫార్మాట్లలో పోటీలను నిర్వహిస్తారు. ఇటీవల నార్వే చెస్ టైటిల్, సెయింట్ లూయిస్ ర్యాపిడ్, బ్లిట్జ్ టైటిల్, గ్రాండ్ చెస్ టూర్ ఫైనల్స్ నెగ్గి ప్రజ్ఞానంద జోరు మీద ఉన్నాడు. అతడి సోదరి వైశాలి మహిళల క్యాండిడేట్స్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. తెలంగాణ కుర్రాడు అర్జున్ గత కొన్నేళ్లుగా ర్యాపిడ్, బ్లిట్జ్‌లో స్థిరంగా రాణిస్తున్నాడు. ఈ ముగ్గురు ఈ టోర్నీలో ఎలా ఆడతారో చూడాలి.

నాలుగు గ్రూపులుగా విడిపోయి

ప్రపంచ నంబర్‌వన్ మాగ్నస్ కార్ల్‌సన్, అమెరికా స్టార్లు ఫాబియానో కరువానా, వెస్లీ సో తదితరులు ఈ పోటీల్లో ఆడుతున్నారు. 24 మంది పాల్గొనే ఈ టోర్నీలో ప్లేయర్లు గ్రూప్‌కు ఆరుగురు చొప్పున నాలుగు గ్రూపులుగా విడిపోయి తలపడతారు. లీగ్ దశ డబుల్ రౌండ్ రాబిన్ పద్ధతిలో జరుగుతుంది. ప్రతి గ్రూప్‌లో తొలి రెండు స్థానాల్లో నిలిచిన ప్లేయర్లు నాకౌట్‌కు అర్హత సాధిస్తారు. టోటల్ చెస్ ప్రపంచ ఛాంపియన్‌షిప్ టూర్‌లో భాగంగా మొత్తం నాలుగు టోర్నీలు జరుగుతాయి.

## సిరీస్ గెలిస్తే, ఏం లాభం? తగ్గిన టీమ్‌ఇండియా పర్సంటేజ్ WTC ఫైనల్ ఛాన్స్?లు ఎలా ఉన్నాయంటే?

**శ్రీలంకతో టెస్టు సిరీస్? విజయం - 1-0తో గెలుచుకున్న భారత్ అయినప్పటికీ డబ్ల్యూటీసీ టేబుల్?లో నో యూజ్**




శ్రీలంక పర్యటనలో రెండు మ్యాచ్?ల టెస్టు సిరీస్?ను 1-0తో దక్కించుకున్నప్పటికీ వరల్డ్? టెస్టు ఛాంపియన్?షిప్?లో భారత్?కు ప్రయోజనం కలగలేదు. ఈ పర్యటనలో తొలి మ్యాచ్?లో విజయం సాధించిన టీమ్‌ఇండియా, రెండో టెస్టును డ్రా చేసుకుంది. దీంతో సిరీస్ సొంతమైనా డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో భారత్ స్థానంలో ఎలాంటి మార్పు రాలేదు. ఈ టెస్టు సిరీస్‌కు ముందు పాయింట్ల పట్టికలో ఐదో స్థానంలో ఉన్న భారత్, సిరీస్ గెలిచిన తర్వాత కూడా అదే ప్లేస్?లో కొనసాగుతోంది.

### సిరీస్ దక్కినా తగ్గిన పర్సంటేజీ

సిరీస్?లో తొలి మ్యాచ్?ను గెలుచుకున్న భారత్ పాయింట్ పర్సంటేజీని మెరుగుపర్చుకొంది. ఆ మ్యాచ్ అనంతరం టీమ్‌ఇండియా పాయింట్ పర్సంటీజీ 48.15 నుంచి 53.33కు పెరిగింది. ఇక రెండో మ్యాచ్?లోనూ గెలుపొంది పట్టికలో నాలుగో స్థానంలోకి దూసుకెళ్లాలని భారత్ భావించింది. అందుకు అనుగుణంగానే మ్యాచ్?ను ఆరంభించింది. తొలి నాలుగు రోజులు భారత్?దే ఆధిపత్యంగా సాగింది. కానీ, ఐదో రోజు మాత్రం అదృష్టం శ్రీలంకను వరించింది. ఆ జట్టు ఆల్?రౌండ్ సొనాల్ దినుషతోపాటు లోయార్డర్ క్రీజులో పాతుకుపోవడంతో మ్యాచ్ డ్రాగా ముగిసింది. ఈ ఫలితం భారత్? పర్సంటేజీని దెబ్బతీసింది. టేబుల్?లో పొజిషన్? మారకపోగా, భారత్ గెలుపు శాతం 53.33 నుంచి 51.52కి పడిపోయింది. మరోవైపు, శ్రీలంక గెలుపు శాతం 33.33గా ఉంది. ఆ జట్టు ఆరో స్థానంలోనే కొనసాగుతోంది. ఒకవేళ భారత్ ఈ టెస్టు సిరీస్‌ను 2-0తో గెలిచి ఉంటే బంగ్లాదేశ్?ను వెనక్కినెట్టి నాలుగో ప్లేస్?కు దూసుకెళ్లేది!

### ఇకపై కఠిన సవాల్

2025-27 ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో భారత్ ఇప్పటివరకు మొత్తం 11 మ్యాచ్‌లు ఆడింది. ఇందులో ఐదు విజయాలు, నాలుగు ఓటములు ఉన్నాయి. ఇంకో రెండు టెస్టులను డ్రాగా ముగించింది. ఈ ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్?లో ఫైనల్‌కు చేరాలంటే భారత్ ఇకపై మరింత కష్టపడాల్సి ఉంటుంది. ఈ సీజన్‌లో భారత్ ఇంకా ఏడు టెస్టు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఈ మ్యాచ్‌లలో శుభ్‌మన్ గిల్ నాయకత్వంలోని జట్టుకు కఠిన సవాలు ఎదురుకానుంది. ఇందులో రెండు న్యూజిలాండ్?తో, మరో ఐదు ఆస్ట్రేలియాతో ఆడాల్సి ఉంది. ఈ నేపథ్యంలో భారత్ ఎంతమేర రాణిస్తుందో చూడాలి.

### టాప్?లో ఆసీస్

ప్రస్తుతం డబ్ల్యూటీసీ 2025-27 పాయింట్ల పట్టికలో 80.00 గెలుపు శాతంతో ఆస్ట్రేలియా అగ్రస్థానంలో కొనసాగుతోంది. డిఫెండింగ్ ఛాంపియన్ సౌతాఫ్రికా 75.00 గెలుపు శాతంతో రెండో స్థానంలో ఉంది. 72.22 పాయింట్ పర్సంటేజీతో న్యూజిలాండ్ మూడో ప్లేస్?లో ఉండగా, 55.56 శాతంతో బంగ్లాదేశ్ నాలుగో పొజిషన్?లో కొనసాగుతోంది.

### ఔెజ ఫైనల్? అవకాశాలు

డబ్ల్యూటీసీలో భారత్ ఫైనల్? అవకాశాలు క్లిష్టంగా మారాయి. తదుపరి ఆడనున్న ఏడు టెస్టుల్లోనూ భారత్ నెగ్గితే అప్పుడు పాయింట్ పర్సంటేజీ 70.37కు చేరుకుంటుంది. ఆరు విజయాలు సాధించి, ఒకదాంట్లో ఓడిపోతే 65 శాతంతో ఉంటుంది. ఒకవేళ న్యూజిలాండ్‌తో 0- 2తో ఓడిపోయి, స్వదేశంలో ఆస్ట్రేలియాపై 5- 0తో గెలిస్తే అప్పుడు భారత్ 59.26 పర్సంటేజీతో ఉంటుంది. అప్పుడు ఫైనల్?కు చేరుతుందని గ్యారెంటీ లేదు. ఇతర జట్ల ఫలితాలపై టీమ్‌ఇండియా అవకాశాలు ఆధారపడి ఉంటాయి.

### చనుబాలతో తల్లీబిడ్డలిద్దరికీ మేలట

# ఏ సమయంలో పాలు ఇవ్వాలో తెలుసా?

**తల్లిపాలతో పిల్లలకు ఇన్ఫెక్షన్లు, వ్యాధుల నుంచి రక్షణ ఉంటుందంటున్న నిపుణులు!**



బిడ్డకు తల్లిపాలు అమృతంతో సమానం. సకల పోషకాలు మిళితమైన ఈ పాలు పసిపిల్లలకు శ్రేష్ఠమైనవి. అవి తాగడం వల్ల బిడ్డ ఆరోగ్యంగా పెరగడమే కాదు, ఇవ్వడం వల్ల తల్లి ఆరోగ్యమూ బాగుంటుందని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. అందుకే వాటి విశిష్టతను గురించి అవగాహన కలిగించేందుకు ప్రభుత్వాలు, ఆసుపత్రులు, స్వచ్ఛంద సంస్థలు ఏటా ఆగస్టు మొదటి వారంలో తల్లిపాల వారోత్సవాల్ని నిర్వహిస్తున్నాయి. అసలు తల్లిపాల వల్ల పిల్లలకు, తల్లికి ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి? లాంటి విషయాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం!

**శిశువు తొలి రక్షాకవచం :**

ప్రసవించగానే వచ్చే లేత పసుపు రంగు ద్రవం... దీన్నే కొలొస్ట్రమ్ లేదా ముర్రుపాలు అంటారు. ఇందులో యాంటీబాడీలు సమృద్ధిగా ఉండటంతో పసిపిల్లలకు ఇచ్చే తొలి టీకాగానూ పేర్కొంటారు. కార్బోహైడ్రేట్లు తక్కువగా, కొవ్వులు, ప్రొటీన్ ఎక్కువగా ఉండే కొలొస్ట్రమ్ నవజాత శిశువును ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తుందంటున్నారు నిపుణులు. పొట్టలో మైక్రోబయోమ్?ను ఏర్పరచడంలో సాయపడుతుందని చెబుతున్నారు. అందుకే ఇది శిశువుకి సూపర్?ఫుడ్? కూడా పేర్కొంటున్నారు.

**దీర్ఘకాలిక ఆరోగ్యానికి మేలట :**

తల్లిపాలు తాగే పిల్లల్లో నాడీ సంబంధిత అభివృద్ధి బాగుంటుందని పేర్కొంది. దీర్ఘకాలంలో శారీరక, దంత ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందని తెలిపింది. ఆస్తమా, మధుమేహం, చెవి ఇన్ఫెక్షన్లు, డయేరియ న్యుమోనియా, ల్యుకేమియా వంటివి వచ్చే ప్రమాదం తగ్గుతుందని పేర్కొంది. తల్లిపాలు తాగే పిల్లలు మేధో పరీక్షలలో మెరుగ్గా రాణిస్తారు, అధిక బరువు లేదా ఊబకాయం బారిన పడే అవకాశం తక్కువగా ఉంటుందని ఔను పేర్కొంది.

**సమయాన్ని బట్టి మారే తల్లిపాల గుణం :**

అమ్మపాలు గంటన్నరలోనే జీర్ణమవుతాయని నిపుణులు చెబుతున్నారు. అందుకే, కొంతమంది పిల్లలు తరచూ ఆకలితో లేస్తుంటారని చెబుతున్నారు. ఉదయం పూట వచ్చే పాలు పలుచగా దాహం తీరేలా ఉంటాయని తెలియజేస్తున్నారు. రాత్రివేళల్లో ఇచ్చే పాలల్లో కొవ్వు పరిమాణం ఎక్కువగా ఉంటుందని వివరిస్తున్నారు.

**పాల ఉత్పత్తికి అసలైన రహస్యం :**

పాల ఉత్పత్తికి కారణమైన ప్రొలాక్టిక్ హార్మోన్ అర్ధరాత్రి నుంచి ఉదయం వరకూ ఎక్కువగా స్రవిస్తుందని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి, ఆ సమయంలో బిడ్డకు పాలు పట్టించడం లేదా పంపింగ్ చేయడం వల్ల మరుసటి రోజు ఎక్కువ పాలు ఉత్పత్తి చేయమని శరీరానికి సంకేతం వెళుతుందని తెలియజేస్తున్నారు. అలాకాకుండా, రాత్రివేళ ఇవ్వడం మానేస్తే భవిష్యత్తులో ఉత్పత్తిని తగ్గించమని సంకేతం వెళ్లే ప్రమాదం ఉందని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. చనుబాలిచ్చే సమయంలో రాత్రిపూట ప్రోలాక్టిన్?లో పెరుగుదల పనిచేస్తుందని పేర్కొంది. ఒక రొమ్ములో పాలు త్వరగా స్రవించవచ్చుంటున్నారు నిపుణులు. అందువల్ల బిడ్డ ఆ రొమ్ము పాలు తాగడానికి ఇష్టపడవచ్చని చెబుతున్నారు. తినే ఆహారాన్ని బట్టి పాల రుచి మారుతుందంటున్నారు నిపుణులు. బిడ్డ పెరుగుదల, అభివృద్ధికి అనుగుణంగా వాటిల్లోని పోషకాలు నిరంతరం మారుతుంటాయని చెబుతున్నారు. అందుకే వీటి పునః సృష్టి ఎప్పటికీ సాధ్యం కాదట.

**తల్లికీ లాభమే :**

ఏడాది దాటినా పాలు ఇవ్వడం వల్ల కొన్ని రకాల వ్యాధులు ముఖ్యంగా రొమ్ము, అండాశయ క్యాన్సర్లు.. టైప్ 2 డయాబెటిస్, అధిక రక్తపోటు, గుండె జబ్బులు, ప్రసవానంతర డిప్రెషన్ వంటివి వచ్చే ప్రమాదం తగ్గుతుందంటున్నారు నిపుణులు. ప్రసవం తరవాత గర్భాశయం సాధారణ పరిమాణానికి రావడానికి సాయపడుతుందని చెబుతున్నారు. తల్లిపాలు ఇవ్వడం వల్ల రొమ్ము క్యాన్సర్, అండాశయ క్యాన్సర్, ఆస్టియోపొరోసిస్, హృదయ సంబంధ వ్యాధులు, ఊబకాయం వంటి ప్రమాదాలు తగ్గుతాయని అప్త్రం.బని పేర్కొంది. మొదటి 3 మాసాల నుంచి 12 నెలల వరకూ పాలను ఉత్పత్తి చేయడానికి శరీరం రోజుకు 300-500 క్యాలరీలను ఖర్చు చేస్తుందంటున్నారు నిపుణులు. దాంతో గర్భధారణ సమయంలో పెరిగిన బరువునీ తగ్గించుకోవచ్చని చెబుతున్నారు. బిడ్డనే గమనిస్తూ కబుర్లు చెబుతూ లాలిస్తూ పాలిచ్చే తల్లుల శిశువుని ఎక్కువగా అర్థం చేసుకోగలరని నిపుణులు చెబుతున్నారు. ఇది భవిష్యత్తులో వాళ్ల ప్రవర్తనను తీర్చిదిద్దేందుకూ తోడ్పడుతుందని పేర్కొంటున్నారు. అలాగే, తల్లీబిడ్డల మధ్య భావోద్వేగ బంధం బలపడుతుందని వివరిస్తున్నారు. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

### నిద్రలో చెమటలు పడుతున్నాయా?

# నిర్లక్ష్యం చేస్తే ప్రమాదమేనట!

**రాత్రిపూట చెమటలు పలు ఆరోగ్య సమస్యలకు సంకేతాలు! పలు జాగ్రత్తలు సూచిస్తున్న ఎక్స్?పర్ట్స్?!**



పని, వ్యాయామాలు ఎక్కువ చేసినా, వేడి ప్రదేశాల్లో ఉన్నా చాలా మందికి చెమట పడుతుంటుంది. అయితే, కొంతమందికి వెదర్ చల్లగా ఉండి ఫ్యాన్?, ఏసీ ఆన్?లో ఉన్నప్పటికీ రాత్రుళ్లు నిద్రలో విపరీతంగా చెమటలు పడుతుంటాయి. ఇది చిన్న సమస్యే కదా అని కొంతమంది ఈ విషయాన్ని నిర్లక్ష్యం చేస్తుంటారు. కానీ, ఒక్కోసారి ఇది వివిధ ఆరోగ్య సమస్యలకు సంకేతం కావచ్చని నిపుణులు చెబుతున్నారు. ఈ సమస్య తీవ్ర రూపం దాల్చకముందే మేల్కొని డాక్టర్లను సంప్రదించడం మంచిదంటున్నారు. ఈ క్రమంలో ఎలాంటి ఆరోగ్య సమస్యల కారణంగా నిద్రలో చెమటలు పడతాయో ఇప్పుడు తెలుసుకుందాం!

**హైపర్ థైరాయిడిజం :**

థైరాయిడ్ గ్రంథి జీవక్రియలతోపాటు ఇతర శారీరక విధులు నిర్వర్తించడంలో సమర్థంగా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు. అయితే, ఇది అత్యంత చురుగ్గా మారినప్పుడు హైపర్ థైరాయిడిజం బారిన పడతామని అంటున్నారు. ఫలితంగా, శరీరం వేడికి తట్టుకోలేక చెమటలు పడుతుంటాయని తెలియజేస్తున్నారు. హైపర్? థైరాయిడిజం కారణంగా నిద్రలో చెమటలు పడతాయని పేర్కొంది.

**ఒత్తిడి, ఆందోళన :**

ఉన్నట్లుండి ఒక్కోసారి ఒత్తిడి, ఆందోళనలకు గురవుతామంటున్నారు నిపుణులు. వాటి ప్రభావం మెదడు, శరీరంపై పడుతుందని చెబుతున్నారు. కొన్ని రకాల మానసిక రుగ్మతలున్నప్పుడు కూడా నిద్రలో చెమటలు పట్టే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. ఒత్తిడితో కూడిన సంఘటన గుండె వేగంగా కొట్టుకునేలా, శ్వాస వేగవంతం అయ్యేలా చేస్తుందని పేర్కొంది. కండరాలు బిగుసుకుపోతాయని, చెమట బిందువులు కనిపిస్తాయని తెలిపింది.

**మెనోపాజ్ :**

40 దాటిన మహిళల్లో రాత్రుళ్లు నిద్రలో చెమటలు పడుతున్నాయంటే, వారు మెనోపాజ్?కు చేరువవుతున్నారనడానికి సూచనగా భావించవచ్చని నిపుణులు చెబుతున్నారు. అలాగే, మెనోపాజ్ దశలో ముఖం, మెడ, ఛాతీలో అకస్మాత్తుగా వెచ్చగా అనిపించడం వల్ల చెమట పట్టవచ్చని పేర్కొంది.

కొన్ని రకాల మందులు :

కొన్ని యాంటీ డిప్రెసెంట్స్, డయాబెటిస్ మందులు, స్టెరాయిడ్స్, ఎసిటమైనోఫెన్, ఆస్పిరిన్, అధిక రక్తపోటు మందులు వాడడం వల్ల కూడా నిద్రలో చెమటలు పడతాయని పేర్కొంది. కెఫీన్? ఎక్కువగా ఉండే పదార్థాలు మితిమీరి తీసుకోవడం వల్ల కూడా రాత్రుళ్లు చెమటలు పట్టే అవకాశం ఎక్కువగా ఉంటుందని వివరిస్తున్నారు. నిరంతరంగా, తీవ్రంగా లేదా కారణం తెలియని రాత్రిపూట చెమటలు పడుతుంటే.. ముఖ్యంగా జ్వరం, బరువు తగ్గడం, లేదా శోషరస గ్రంథులు వాపు వంటి లక్షణాలతో పాటుగా ఉంటే డాక్టరుచే పరీక్ష చేయించుకోవాలని పేర్కొంది.

**ఈ జాగ్రత్తలు :**

రాత్రిపూట నిద్రలో చెమటలు పట్టడమనేది తరచూ తలెత్తినా,

# మీ ముఖం, కళ్లలో ఈ సంకేతాలు కనిపిస్తే - బి12 లోపం కావచ్చు!

**ముందుగానే గుర్తించి అలర్ట్ కావాలంటున్న నిపుణులు - ఇలా సెట్? చేసుకోవాలని సూచన**



విటమిన్ బి12 అనేది శరీరానికి ఎంతో అవసరమైన పోషకం. ఇది ఎర్ర రక్త కణాల ఉత్పత్తి, నరాల పనితీరు, ఐచీూ సంశ్లేషణలో కీలక పాత్ర పోషిస్తుందని నిపుణులు చెబుతున్నారు. అయితే, శరీరానికి సరిపడా విటమిన్ బి12 లభించకపోయినా లేదా శరీరం దానిని సరిగ్గా గ్రహించలేకపోయినా.. ఆ లోపం చర్మం, నోరు, కళ్లతో సహా పలు అవయవాలపై ప్రభావం చూపుతుందంటున్నారు. ఈ లోపానికి సంబంధించిన అనేక ప్రారంభ లక్షణాలు, వ్యాధి నిర్ధారణ కావడానికి చాలా కాలం ముందే అద్దంలో స్పష్టంగా కనిపిస్తాయని పేర్కొంటున్నారు. ఈ హెచ్చరిక సంకేతాలను ముందుగానే గుర్తించడం ద్వారా సకాలంలో వైద్య సహాయం పొందవచ్చని సూచిస్తున్నారు. నరాల దెబ్బతినడం వంటి దీర్ఘకాలిక సమస్యలను నివారించవచ్చని సలహా ఇస్తున్నారు.

**పాలిపోయిన చర్మం :**

బి12 లోపం ప్రారంభ సంకేతాలలో చర్మం సాధారణం కంటే ఎక్కువగా పాలిపోవడం ఒకటని నిపుణులు చెబుతున్నారు. శరీరంలో విటమిన్ బి12 స్థాయిలు తగ్గడం వల్ల 'మెగాలోబ్లాస్టిక్ అనీమియా' వచ్చే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. ఇలాంటప్పుడు శరీరం ఆరోగ్యకరమైన ఎర్ర రక్త కణాలను తక్కువగా ఉత్పత్తి చేస్తుందని పేర్కొంటున్నారు. దీనివల్ల శరీర కణజాలాలకు ఆక్సిజన్ సరఫరా తగ్గిపోతుందని తెలియజేస్తున్నారు. ఫలితంగా, చర్మం పాలిపోయినట్లు కనిపిస్తుందని వివరిస్తున్నారు. ఈ క్రమంలో విటమిన్ బి12 లోపం వల్ల కలిగే రక్తహీనతను గుర్తించడానికి డాక్టర్లు కింది కనురెప్పల లోపలి భాగాన్ని కూడా పరీక్షించవచ్చని చెబుతున్నారు. మెగాలోబ్లాస్టిక్ అనీమియా అనేది ఒక రకమైన విటమిన్ లోప అనీమియా, ఇది మీకు తగినంత విటమిన్ బి12 లభించనప్పుడు సంభవిస్తుందని ఎర్కొంది. దీనివల్ల చర్మం మామూలు కన్నా పాలిపోయి ఉంటుందని తెలిపింది.

**పెదవుల మూలల్లో పగుళ్లు :**

పెదవుల మూలల్లో నొప్పిగా ఉండే పగుళ్లు లేదా చీలికలు ఏర్పడటాన్ని వైద్య పరిభాషలో 'యాంగ్యులర్ చైలిటిస్' అంటారు. ఇది విటమిన్ బి12 లోపంతో ముడిపడి ఉండవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఈ పుండ్లు తరచుగా ఎర్రగా మారి, వాపు వస్తాయని అంటున్నారు. అలాగే ఆ ప్రాంతం పొడిబారడం లేదా పొట్టులా రాలడం వల్ల మాట్లాడేటప్పుడు లేదా తినేటప్పుడు తీవ్రమైన నొప్పిని కలిగిస్తాయని అంటున్నారు. ఐరన్ లోపం లేదా ఫంగల్ ఇన్ఫెక్షన్ల వల్ల కూడా ఈ యాంగ్యులర్ చైలిటిస్ వచ్చే అవకాశం ఉందని పేర్కొంటున్నారు.

**నాలుక ఇలా చెబుతుంది! :**

విటమిన్ బి12 లోపం సంకేతాల్లో 'గ్లాసైటిస్' ఒకటని నిపుణులు చెబుతున్నారు. దీనినే నాలుక వాపు అంటారు. దీనివల్ల నాలుక ముదురు ఎరుపు రంగులోకి మారి.. నునుపుగా, మెరుస్తూ, వాచిపోయి, తాకితే నొప్పిగా లేదా సున్నితంగా ఉంటుందని అంటున్నారు. నాలుకపై ఉండే 'పాపిల్లే' అనబడే చిన్న చిన్న బుడిపెలు క్రమంగా మాయమైపోతాయని పేర్కొంటున్నారు. దీనివల్ల నాలుక సాధారణం కంటే చాలా నునుపుగా కనిపిస్తుందని తెలియజేస్తున్నారు. కొంతమందిలో నాలుక మంటగా అనిపించడం, ఆహారం మింగేటప్పుడు నొప్పి రావడం, కారంగా ఉండే పదార్థాలు తినలేకపోవడం, రుచి మారడం వంటి సమస్యలు కూడా ఎదురవుతాయని వివరిస్తున్నారు.

**తరచుగా వచ్చే నోటి పుండ్లు లేదా ఎర్రటి మచ్చలు :**

నోటిలో తరచుగా పుండ్లు రావడం లేదా నోటి లోపలి భాగంలో తగ్గకుండా ఉండే ఎర్రటి మచ్చలు కనిపించడం కొన్నిసార్లు విటమిన్ బి12 లోపాన్ని సూచించవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఈ పుండ్లు నాలుక, చిగుళ్లు, బుగ్గల లోపలి భాగం, పెదవులపై రావచ్చుట. అప్పుడప్పుడు నోటి పూత రావడం సాధారణమే అయినప్పటికీ, పదే పదే రావడం లేదా త్వరగా మానకపోతే డాక్టర్లను సంప్రదించాలని సూచిస్తున్నారు. విటమిన్ బి12 లోపం వివిధ నోటి సంబంధిత లక్షణాలతో ముడిపడి ఉంటుందని పేర్కొంది.

**పచ్చని చర్మం లేదా కళ్లు :**

కొంతమందిలో విటమిన్ బి12 లోపం వల్ల స్వల్ప కామెర్లు రావచ్చుట. దీనివలన చర్మం లేదా కంటిలోని తెల్లసొన భాగం కొద్దిగా పసుపు రంగులోకి మారుతుందని నిపుణులు చెబుతున్నారు. శరీరంలో ఎర్ర రక్త కణాలు సాధారణం కంటే వేగంగా విచ్ఛిన్నం అవ్వడం వల్ల ఇది జరుగుతుందని అంటున్నారు. దీనివలన రక్త ప్రవాహంలో 'బిలిరుబిన్' స్థాయిలు పెరుగుతాయని తెలియజేస్తున్నారు. విటమిన్ బి 12 లోపం వల్ల చర్మం, కళ్లు పసుపు రంగులో కనిపిస్తాయని పేర్కొంది.

**దృష్టి లోపాలు :**

విటమిన్ బి12 లోపం దీర్ఘకాలం పాటు కొనసాగితే అది తీవ్రమైన సమస్యగా మారి ఆప్టిక్ నరానికి (కంటి నుంచి మెదడుకు దృశ్య సమాచారాన్ని చేరవేసే నరం) నష్టం కలిగించవచ్చని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల చూపు మసకబారడం, వస్తువులను స్పష్టంగా చూడలేకపోవడం, రంగులను గుర్తించడంలో ఇబ్బంది పడటం, బ్లైండ్ స్పాట్స్ వంటి లక్షణాలు కనిపించవచ్చని పేర్కొంటున్నారు. అయితే, ఈ సమస్యకు సకాలంలో చికిత్స తీసుకోకపోతే నరాలు దెబ్బతినడం అనేది శాశ్వత సమస్యగా మారే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. కాబట్టి, కంటి చూపులో ఎలాంటి స్పష్టమైన కారణం లేని మార్పులు కనిపించినా వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలట.

**డాక్టర్?ను ఎప్పుడు సంప్రదించాలి? :**

ముఖం, కళ్లలో వచ్చే మార్పులు ఆధారంగా మాత్రమే విటమిన్ బి12 లోపాన్ని పూర్తిగా నిర్ధారించలేమంటున్నారు నిపుణులు. కానీ, ఈ లక్షణాలు సుదీర్ఘకాలం పాటు ఉంటూ.. వాటితో పాటు అలసట, బలహీనత, చేతులు లేదా కాళ్లలో తిమ్మిర్లు, సూదులతో గుచ్చినట్లు అనిపించడం, జ్ఞాపకశక్తి సమస్యలు లేదా నడిచేటప్పుడు బ్యాలెన్స్ తప్పడం వంటి సమస్యలు కూడా ఉంటే అసలు నిర్లక్ష్యం చేయవద్దని ంఎఱవఅఎవ ఎఱతీవష్ పేర్కొంది. ఒక సాధారణ రక్త పరీక్ష ద్వారా శరీరంలోని విటమిన్ బి12 స్థాయిలను తెలుసుకోవచ్చని సలహా ఇస్తున్నారు. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. కానీ, వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# కామెర్లు చాలా డేంజర్! ఇలా చేయాలంటున్న నిపుణులు!

**జాండీస్ విషయంలో నిర్లక్ష్యం వద్దంటున్న నిపుణులు సకాలంలో గుర్తిస్తేనే మేలని హెచ్చరిక!**



కామెర్లు అనేది చర్మం, కళ్లు పసుపు రంగులోకి మారే ఒక పరిస్థితి. ఎర్ర రక్త కణాలు విచ్ఛిన్నమయ్యే సమయంలో ఉత్పత్తి అయ్యే 'బిలిరుబిన్' అనే పసుపు రంగు వర్ణద్రవ్యం శరీరంలో పేరుకుపోవడం వల్ల ఈ సమస్య వస్తుందని నిపుణులు చెబుతున్నారు. స్వల్పంగా ఉండే కామెర్లు కొన్నిసార్లు హానికరం కానప్పటికీ, ఎక్కువ కాలం ఉండే లేదా తీవ్రమైన కామెర్లు వైద్య సహాయం అవసరమయ్యే అంతర్గత ఆరోగ్య సమస్యలను సూచిస్తాయంటున్నారు. వీటిని సకాలంలో గుర్తించి, చికిత్స తీసుకోవాలని సూచిస్తున్నారు.

**హెపటైటిస్ :**

కామెర్లు రావడానికి అత్యంత సాధారణ కారణాలలో హెపటైటిస్ ఒకటని ఎంఎ పేర్కొంది. ఇది హెపటైటిస్ ఞా,దీ లేదా జ వంటి వైరస్?ల వల్ల కాలేయానికి వచ్చే ఒక రకమైన వాపు అని నిపుణులు చెబుతున్నారు. ఈ ఇన్?ఫెక్షన్లు బిలిరుబిన్?ను ప్రాసెస్ చేసే కాలేయ సామర్థ్యానికి ఆటంకం కలిగిస్తాయంటున్నారు. దీనివల్ల అది శరీరంలో పేరుకుపోతుందని వివరిస్తున్నారు. దీని లక్షణాలలో అలసట, వికారం, కడుపు నొప్పి, ముదురు రంగులో మూత్రం రావడం వంటివి కూడా ఉండవచ్చని తెలియజేస్తున్నారు. ఈ క్రమంలో లివర్ దెబ్బతినకుండా ఉండడానికి దీన్ని ముందస్తుగా గుర్తించడం, సరైన చికిత్స తీసుకోవడం చాలా ముఖ్యమని సూచిస్తున్నారు.

**పిత్తాశయ రాళ్లు :**

పిత్తాశయంలో రాళ్లు (గాల్?స్టోన్స్) ఏర్పడటం లేదా పిత్తవాహికలలో అడ్డంకులు ఏర్పడటం వల్ల పిత్తరసం (బైల్) కాలేయం నుంచి బయటకు రాకుండా, జీర్ణవ్యవస్థలోకి ప్రవేశించకుండా ఆగిపోతుందని నిపుణులు చెబుతున్నారు. దీని ప్రవాహానికి అడ్డంకి ఏర్పడినప్పుడు, బైల్? రక్తప్రవాహంలో పేరుకుపోయి కామెర్లకు దారితీస్తుందని అంటున్నారు. ఈ సమస్య ఉన్నవారిలో తీవ్రమైన కడుపు నొప్పి, వాంతులు, తెల్లటి లేదా లేత రంగు మల విసర్జన వంటి లక్షణాలు కనిపించవచ్చని తెలియజేస్తున్నారు.

**మద్యపానం వల్ల వచ్చే కాలేయ వ్యాధి :**

అధికంగా మద్యం సేవించడం వల్ల కాలేయ కణాలు కాలక్రమేణా దెబ్బతింటాయని నిపుణులు చెబుతున్నారు. ఇది ఆల్కహాలిక్ లివర్ డిసీజ్?కి దారితీస్తుందని అంటున్నారు. ఇది బిలిరుబిన్?ను సమర్థవంతంగా ప్రాసెస్ చేసే కాలేయ సామర్థ్యాన్ని తగ్గిస్తుందట. దీంతో బిలిరుబిన్ అనే పదార్థం శరీరంలో పేరుకుపోతుందట. దీంతో కామెర్లు వస్తాయని పేర్కొంది. అయితే, తీవ్రమైన సందర్భాల్లో కడుపు ఉబ్బరం, అలసట, గందరగోళం వంటి ఇతర లక్షణాలు కూడా తరచుగా కనిపిస్తాయట. అయితే, మద్యం సేవించడాన్ని తగ్గించడం, ముందస్తుగా డాక్టర్లను సంప్రదించడం వల్ల కాలేయం శాశ్వతంగా దెబ్బతినకుండా నిరోధించవచ్చని పేర్కొంటున్నారు.

**హీమోలిటిక్ అనీమియా :**

హీమోలిటిక్ అనీమియా అనేది శరీరంలో కొత్త ఎర్ర రక్తకణాలు తయారయ్యే వేగం కంటే, అవి వేగంగా విచ్ఛిన్నమవ్వడం లేదా నశించిపోవడం వల్ల ఈ సమస్య ఏర్పడుతుందట. దీనివల్ల శరీరంలో బిలిరుబిన్ స్థాయిలు పెరుగుతాయని నిపుణులు చెబుతున్నారు. ఇది కామెర్లకు దారితీస్తుందని పేర్కొంది. ఈ సమస్య ఉన్నవారిలో ముదురు రంగు మూత్రం, అలసట, గుండె వేగంగా కొట్టుకోవడం వంటి ఇతర లక్షణాలు కనిపించవచ్చుట.

**కాలేయ క్యాన్సర్ లేదా సిరోసిస్ :**

సిరోసిస్, కాలేయ క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులు, లివర్ పనితీరును దెబ్బతీసి కామెర్లకు కారణమవుతాయంటున్నారు నిపుణులు. కాలేయానికి దీర్ఘకాలంగా జరిగే నష్టం వల్ల సిరోసిస్ వస్తుందట. ఇది కాలేయం?పై మచ్చలు ఏర్పడేలా చేసి కాలేయ పనితీరును క్షీణింపజేస్తుందని చెబుతున్నారు. అలాగే, కాలేయ క్యాన్సర్?, ట్యూమర్స్ పెరగడం వల్ల పిత్తరస ప్రవాహానికి అడ్డంకి ఏర్పడుతుందని వివరిస్తున్నారు. ఈ రెండు పరిస్థితులకు డాక్టర్ చికిత్స తీసుకోవాలని సూచిస్తున్నారు. ఈ క్రమంలో బరువు తగ్గడం, కడుపు ఉబ్బరం, నిరంతర అలసట లాంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయవద్దంటున్నారు. కాలేయ కణితికి మొదటి, కొన్నిసార్లు ఒకే ఒక్క సంకేతం కామెర్లు అని పేర్కొంది. కామెర్లు అనేది కేవలం బాహ్య రూపానికి సంబంధించిన సమస్య మాత్రమే కాదట. ఇది నిర్లక్ష్యం చేయకూడని ఒక అంతర్గత ఆరోగ్య సమస్యకు సంకేతమంటున్నారు నిపుణులు. కాలేయ ఇన్?ఫెక్షన్లు నుంచి పిత్తవాహిక అడ్డంకుల వరకు దీనికి గల ముఖ్య కారణాలను అర్థం చేసుకోవాలని చెబుతున్నారు. అలాగే, ముందస్తు హెచ్చరికలను నిర్లక్ష్యం చేయవద్దని సూచిస్తున్నారు. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం.

# రూమ్ ఫ్రెష్నర్స్ వాడుతున్నారా? ఈ విషయాలు తప్పక తెలుసుకోవాల్సిందేనట!

**పరిమళం చాటున ప్రమాదం - రూమ్ ఫ్రెష్?నర్స్ అతిగా వాడితే ఆరోగ్య సమస్యలు వస్తాయంటున్న నిపుణులు!**



ఇంట్లో వాసన వస్తుందనో, బంధువులు వస్తున్నారనో, తాజా పరిమాళాలు వెదజల్లాలనో, ఇతర కారణాల వల్ల ఇళ్లలో రూమ్? ఫ్రెష్?నర్స్ వాడకం విపరీతంగా పెరిగిపోయింది. బయట మార్కెట్లో ఇవి రకరకాల ఫ్లేవర్లలో లభ్యమవటంతో గదుల్లోనే కాదు, వాహనాల్లోనూ విరివిగా వాడేస్తున్నారు. స్టోర్ రూమ్?, బాత్రూమ్?ల్లో ఎప్పుడో ఓ సారి వాడితే అంతగా ప్రభావమేమి ఉండదట. కానీ, రోజుల్లో ఎక్కువ సమయం గడిపే ప్రదేశాల్లో ఎక్కువగా వాడొద్దని నిపుణులు చెబుతున్నారు. మార్కెట్లో దొరికే కృత్రిమ పరిమళాలు తాత్కాలికంగా సుగంధం వెదజల్లినా దీర్ఘకాలం వాడితే వివిధ రకాల అలర్జీలు వస్తాయని హెచ్చరిస్తున్నారు. మరి, అదెలాగో ఇప్పుడు తెలుసుకుందాం!

**ఎన్నిరకాలో :**

స్ప్రే చేసేందుకు బాటిల్స్, వెలిగించేందుకు కొవ్వొత్తులు, అగరుబత్తీలు, గది ఉష్ణోగ్రత వద్దే సువాసన వెదజల్లే సాచెట్స్, ఉండలు, గ్రాన్యూల్స్, స్టిక్కర్లుగా ఇలా ఎన్నో రూపాల్లో మార్కెట్లో లభ్యమవుతున్నాయి. ఇందులో స్ప్రే చేసేవి, వెలిగించే వాటితో పాటు అన్నీ ఆరోగ్యానికి హాని చేసేవే అని నిపుణులు చెబుతున్నారు.

**ప్రభావమేంటి? :**

ఫ్రెష్?నర్స్?లో థాలేట్స్ (సింథటిక్ రసాయన మిశ్రమం), అస్థిరమైన రసాయన సమ్మేళనాలు ఉంటాయంటున్నారు నిపుణులు. కొన్ని లేబుల్స్?పై థాలెట్స్ బదులు ఐజూ, ఐదీూ, ప్లాస్టిసైజర్ అని తెలియజేస్తారట. అయితే, ఈ థాలెట్స్ కావాల్సిన ఫ్లేవర్ వాసనను అంటిపెట్టుకుని, ఎక్కువ సమయం సువాసన వచ్చేలా చేస్తాయని వివరిస్తున్నారు. చాలా ఫ్రెష్?నర్స్?లో మిథైల్ పారాబెన్, ప్రొపైల్? పారాబిన్, ఫార్మాల్డిహైడ్?లు వాడుతారట. ఇవి సుగంధం ఎక్కువ కాలం ఉండేందుకు ఇవి సహాయకారిగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. రూమ్ ఫ్రెష్?నర్ డబ్బాలలో బ్యూటేన్, ఐసో బ్యూటేన్, ప్రొపేన్ అనే రసాయనాలను వాడుతారని నిపుణులు చెబుతున్నారు. తుంపర్లుగా గది అంతా స్ప్రే అయ్యేందుకు ఇవి సహాయపడతాయని తెలియజేస్తున్నారు.

**ప్రభావం :**

ఇలాంటివి విషపూరితమని నిపుణులు చెబుతున్నారు. గాఢత ఎక్కువైతే ఊపిరాడదని అంటున్నారు. అలసట, వికారం అనిపిస్తుందని పేర్కొంటున్నారు. అంతేకాదు, వాణిజ్యపరమైన రూమ్ ఫ్రెష్?నర్?ల ప్రధాన ఫార్ములాలో క్రిమి సంహారకాలు, ఆక్సిడైజర్లు, అలర్జీ కారకాలు, శానిటైజర్లు, ఇతర రసాయనాలు శ్వాసకోశ, నాడీ సంబంధ సమస్యలు కలిగిస్తాయని ' అనే మూలికల ఆధారిత ఫ్రెష్?నర్ తయారు చేసినప్పుడు పుణె డీమ్డ్ వర్సిటీ వెల్లడించింది.

**దీర్ఘకాలిక సమస్యలు :**

ఎయిర్ ఫ్రెష్?నర్?లలో కొన్ని రకాలను పీలిస్తే కొందరికి వెంటనే తలనొప్పి, వాంతులు, కళ్లు తిరగడం వంటి సమస్యలు వస్తాయంటున్నారు నిపుణులు. దీనివల్ల దీర్ఘకాలిక శ్వాసకోశ సమస్యలు తలెత్తొచ్చని హెచ్చరిస్తున్నారు. కాయిల్స్, అగరుబత్తీలు, రూమ్ ఫ్రెష్?నర్స్, ఎయిర్ ఫ్రెష్?నర్స్, టాయిలెట్ క్లీనర్లు.. ఏవైనా గాఢమైన వాసనను విడుదల చేస్తాయి. దీంతో ముక్కు కారడం, మండటం లాంటి సమస్యలు రావొచ్చు. వీటిని పట్టించుకోకపోతే దగ్గు, తుమ్ముల వరకు వెళ్తుంది. అయినా, వాడేస్తుంటే ఊపిరితిత్తుల్లోకి గాలి వెళ్లే ప్రధాన మార్గంలో సమస్య వస్తుంది. ఛాతీ భాగం బిగుతుగా, పిల్లికూతలు, ఆయాసం వస్తాయి. చాలామంది బయటకు వెళ్తేనే వాయు కాలుష్యం బారిన పడతామని అనుకుంటారు. కానీ,ఇంట్లో కృత్రిమ సుగంధాలతో వచ్చే సమస్యల గురించి పట్టించుకోరు. కృత్రిమ వాసనలను నియంత్రిస్తే 70 శాతం శ్వాస సమస్యలు తగ్గిపోతాయి- డాక్టర్ రమణ ప్రసాద్, పల్మనాలజిస్టు

APTEL/26/A4813
శ్రీ వార్త
జాతీయ తెలుగు దినపత్రిక

# గిడుగు రామ్మూర్తి జన్మదినం. మనకు మన భాషకు కూడా పర్వదినం...

# వెలుగు ఫౌండేషన్ బాధ్యులు చందమామ బాబు,



మచిలీపట్నం శ్రీవార్త న్యూస్: తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా వెలుగు ఫౌండేషన్, తెలుగు భాషా సాంస్కృతిక సమాఖ్యల సంయుక్త ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో తెలుగుతల్లి విగ్రహానికి విశేషపూజలు జరిగాయి. కార్యక్రమంలో వెలుగు ఫౌండేషన్ బాధ్యులు చందమామ బాబు, తెలుగు భాషా సాంస్కృతిక సమాఖ్య బాధ్యులు అప్పినేడి పోతరాజు, అనుముకొండ వెంకటేశ్వరరావు, వై ఎన్ వి సురేష్ బాబు, ఎపిటిఫ్ బాధ్యులు అంబటిపూడి సుబ్రహ్మణ్యం తదితరులు హాజరై మన మాతృభాషాభివృద్ధికి సమాలోచన చేశారు. తెలుగు భాషా సాంస్కృతిక సమాఖ్య ప్రధాన కార్యదర్శి అప్పినేడి పోతరాజు మాట్లాడుతూ, వ్యవహారిక భాషా ఉద్యమం నడిపి విజయం సాధించి భాషను సజీవంగా నిలిపిన గిడుగు వెంకట రామమూర్తి గారి పుట్టినరోజును మనం తెలుగు భాషా దినోత్సవం గా జరుపుకుంటూ వారి సేవలను గుర్తు చేసుకుంటున్నామన్నారు. వారు మన మనసుల్లో నేటికీ చిరంజీవిగా నిలిచి ఉన్నారని పేర్కొన్నారు. తెలుగు భాషకు గిడుగువారు చేసిన సేవకు ఘనంగా వారికి నివాళులర్పించి గ్రాంథికమ్ము నెత్తిన పిడుగు గిడుగు, వ్యవహార భాషోద్యమ స్థాపక ఘనుడు గిడుగు, తేట తేనియల తెల్లని పాల మీగడ గిడుగు, కూరి తెలుగు భాషకు గొడుగు గిడుగు అంటూ వారిని కొనియాడారు. చందమామ బాబు మాట్లాడుతూ, తెలుగు రాష్ట్రం లో తెలుగు దేశం పాలన లో తెలుగు మాట్లాడే ప్రజల కొరకు తెలుగు మాధ్యమం లేకపోవడం చాలా దారుణం. ప్రభుత్వపరంగా తెలుగు భాషా దినోత్సవాన్ని పాఠశాలల్లో నిర్వహించే విధంగా పాలకులు చర్యలు తీసుకోవాలి అన్నారు



తెలుగు భాషా సాంస్కృతిక సమాఖ్య కార్యదర్శి వై ఎన్ వి సురేష్ బాబు గారు మాట్లాడుతూ ఆనాటి పెద్దలు, పండితులు ఎంత వ్యతిరేకించినా పట్టుదలతో వ్యవహారిక భాషా ఉద్యమం కోసం గిడుగు వారు పోరాడిన ఫలితంగానే చలం, కుటుంబరావు, గోపీచంద్, రావూరి భరద్వాజ లాంటి వారు రచనలను వ్యవహారిక భాషలో చేసి భాషను సుసంపన్నం చేశారన్నారు. తెలుగు ఉపాధ్యాయులు లంకా రాజేష్ మాట్లాడుతూ పాఠశాలల్లో తెలుగు వెనకబడుతున్నదని తగిన చర్యలు తీసుకోవాలని, వివిధ సంఘాల వారు భాషాభివృద్ధికి కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఏపీటీఎఫ్ నాయకులు అంబటిపూడి సుబ్రమణ్యం గిడుగు రామమూర్తి పంతులు తెలుగు సరస్వతి నోముల పంట అన్న కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ గారి వాక్యాలను గుర్తు చేశారు. తెలుగు భాష సాంస్కృతిక సమాఖ్య కార్యదర్శి విశ్రాంత ప్రధానోపాధ్యాయులు అనుమకొండ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తెలుగు నాట వెలుగు ఫౌండేషన్, తెలుగు భాష సంస్కృతి సమాఖ్య, సాహితీ మిత్రులు లాంటి సంస్థలు సాహితీ సాంస్కృతిక సేవా రంగాలలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ గిడుగు వారి వారసత్వాన్ని కొనసాగిస్తున్నాయని పేర్కొన్నారు. ఉదయం శుభారంభంగా జరిగిన ఈ కార్యక్రమంలో వెలుగు ఫౌండేషన్ సభ్యులు డి జగ్గారావు, తెలుగు సాహిత్య అభిమాని రేపల్లె వెంకట వీర వసంత రావు, టి.విజయ్, దుర్గారావు తదితరులు హాజరై అందరికీ తెలుగుభాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## రక్షాబంధన్ కార్యక్రమంలో చిన్నారులు !!







నిజాంపేట్, హైదరాబాద్ శ్రీ వార్త ప్రత్యేక ప్రతినిధి : ఆధ్యాత్మిక సేవకులు సీనియర్ పాత్రికేయులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు మనుమలు చి. శ్రీధరమల్లె మహాదేవ్, చి. శ్రీరామ్ రక్షాబంధన్ కార్యక్రమంలో





పత్యేక ఆకర్షణగా నిలిచారు. శుక్రవారం హైదరాబాదు పట్టణంలోని నిజాంపేట్ లో రక్షాబంధన్ వేడుక కార్యక్రమం ఎంతో ఘనంగా జరిగింది. ప్రతి సంవత్సరం ఇక్కడ ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు ఒకచోట సనావేశం అవుతారు. ఈ సారి ఎస్. ఎస్. ఆర్. మనుమలు ఈ వేడుకలో పాల్గొన్నారు. వీరికి కూడా రాఖీలు కట్టి మన సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టారు.

## కాళికా అమ్మవారి ఆలయ అన్న సమారాధనలో పాల్గొన్న జనసేన నగర అధ్యక్షుడు గడ్డం రాజు



మచిలీపట్నం శ్రీవార్త న్యూస్: మచిలీపట్నం చిలకలపూడి సర్కార్ తోట ప్రాంతంలో కొలువైన కాళికా అమ్మవారి ఆలయంలో జరిగిన అన్న సమారాధన కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డం రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిలకలపూడి కాళికా అమ్మవారి ఆలయం అత్యంత ప్రసిద్ధ శక్తి దేవాలయమని, ఈ ఆలయానికి, దసరా ఉత్సవాలకు వందల ఏళ్ల చరిత్ర ఉందన్నారు. ఆంజనేయ స్వామి జన్మ నక్షత్రం పూర్వాభాద్రను పురస్కరించుకుని ప్రత్యేక పూజలు, అన్నప్రసాద వితరణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా దేవాలయాల అభివృద్ధి, సనాతన ధర్మ పరిరక్షణకు ఆధ్యాత్మిక కార్యక్రమాలు అద్భుతంగా జరుగుతున్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జోడిగుడుల దేవస్థానం చైర్మన్ దేవనూరి వీరబాబు, డైరెక్టర్లు తోట పవన్ కుమార్, రామాచారి, ఆలయ ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

## జాతీయ క్రీడకు ప్రాధాన్యత ఇవ్వటం గర్వకారణం....

### బి.ఆదినారాయణ



కృష్ణాజిల్లా శ్రీ వార్త న్యూస్: జాతీయ క్రీడైన హాకీకి ప్రాధాన్యం ఇవ్వటం గొప్ప విషయమని పమిడిముక్కల మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్ భోగి రెడ్డి ఆదినారాయణ అన్నారు. శనివారం జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా పమిడిముక్కల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు జూనియర్ కాలేజ్ ని సందర్శించి అంతర్జాతీయ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ 1928, 1932, 1936 సంవత్సరంలలో జరిగిన ఒలంపిక్స్ క్రీడలలో వరుసగా మూడుసార్లు హాకీ క్రీడలో బంగారు పతకం సాధించడానికి కారకుడయ్యాడని,అందువల్లనే ఆయనను హాకీ మాంత్రికుడు అని పిలుస్తారని అన్నారు. బెర్లిన్ ఒలింపిక్స్ లో బంతి హాకీ స్టిక్ ను అంటుకొని ఉండటానికి గమనించిన జర్మనీ నియంత ఎడాల్ఫ్ హిట్లర్ ధ్యాన్చంద్ స్టిక్లో ఏమైనా అయస్కాంతం ఉన్నదేమో అన్న అనుమానంతో స్టిక్కు పగలగొట్టించగా అటువంటి ఏమీ లేవని గమనించి బహుమతి ప్రధాన సమయంలో ధ్యాన్ చంద్ ని పిలిచి జర్మనీ తరఫున ఆడితే మిలటరీలో సర్వ సైన్యాధ్యక్షుడు చేస్తాను అని సిఫార్సు చేయగా, నా దేశానికి సైనికునిగానే సేవ చేస్తూ చనిపోతాను కానీ పరాయి దేశానికి ఆడను అన్న దీశాలి ధ్యాన్చందని పొగిడారు. ప్రధానోపాధ్యాయురాలు గుంటక మెర్సి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని క్రీడాకారులు ఎటువంటి సమస్య అయినా పరిష్కరించగల సామర్థ్యం కలిగి ఉంటారని అన్నారు. మారుమూల ప్రాంతం అయిన పమిడిముక్కల హైస్కూల్ నందు విద్య క్రీడలు రెండు సమపాళ్లలో నడవడం గర్వించదగ్గ విషయం అన్నారు.ఈ కార్యక్రమంలో పమిడిముక్కల పాఠశాల క్రీడా ఉపాధ్యాయులు ఇమ్మడి వెంకట నారాయణ, ఉపాధ్యాయని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సివిల్ సర్వీసెస్ జూనియర్స్ శిక్షణలో నవ్యశ్రీ ప్రతిభ

### రాష్ట్రస్థాయిలో తృతీయ స్థానం సాధించిన రేపల్లె విద్యార్థిని



రేపల్లె శ్రీ వార్త న్యూస్: సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ జె.డి. లక్ష్మీనారాయణ సారథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా 5వ తరగతి నుంచి 12వ తరగతి వరకు విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న ఐ ఎ ఎస్, ఐ పీ ఎస్, ఐ ఎఫ్ ఎస్ సివిల్ సర్వీసెస్ జూనియర్స్ ట్రైనింగ్ ప్రోగ్రామ్లో బాపట్ల జిల్లా రేపల్లెకు చెందిన ఆళ్ళ నవ్యశ్రీ రాష్ట్రస్థాయిలో తృతీయ స్థానం సాధించి ప్రతిభ చాటింది. చిన్న వయస్సులోనే ప్రతిష్ఠాత్మక శిక్షణా కార్యక్రమంలో పాల్గొని రాష్ట్రస్థాయి మూడో స్థానాన్ని కైవసం చేసుకోవడం విశేషంగా నిలిచింది. రేపల్లెలోని మౌంట్ ఫోర్ట్ స్కూల్లో 5వ తరగతి చదువుతున్న నవ్యశ్రీ చదువుతో పాటు పోటీ పరీక్షలకు అవసరమైన పరిజ్ఞానాన్ని పెంపొందించుకుంటూ ఈ ఘనత సాధించింది. రాష్ట్రస్థాయిలో మూడో స్థానం సాధించడంపై ఆమె తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, రేపల్లె ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. నవ్యశ్రీ తండ్రి ఆళ్ళ సూరిబాబు న్యాయవాదిగా విధులు నిర్వహిస్తున్నారు. నవ్యశ్రీ చదువుతో పాటు భాషా నైపుణ్యాలపైనా ఆసక్తి కనబరుస్తోంది. ఇప్పటికే హిందీ పరిచయ, ప్రాథమిక, మధ్యమిక, రాష్ట్ర, ప్రవేశిక, విశారద--1 పరీక్షల్లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించింది. చిన్న వయస్సులోనే భాషా పరిజ్ఞానం, పోటీ పరీక్షలపై పట్టుదలతో రాణించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. భవిష్యత్తులో సివిల్ సర్వీసెస్లో ఉన్నత స్థాయికి చేరుకోవాలనే లక్ష్యంతో నవ్యశ్రీ ముందుకు సాగుతోంది. ఈ విజయం ఆమెకు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తుందని తల్లిదండ్రులు తెలిపారు. ఆమెను ప్రోత్సహిస్తున్న పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. నవ్యశ్రీ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి రేపల్లెకు, బాపట్ల జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని పలువురు పట్టణ ప్రముఖులు ఆకాంక్షించారు.

## మచిలీపట్నం నుంచి కాకినాడ, అమలాపురం బస్సు సర్వీసులు పునరుద్ధరించండి

### ఆర్టీసీ చైర్మన్ కు బీసీ సంఘం వినతి



మచిలీపట్నం శ్రీవార్త న్యూస్: మచిలీపట్నం నుంచి కాకినాడ, అమలాపురంలకు బస్సు సర్వీసులను పునరుద్ధరించాలని కోరుతూ బీసీ సంక్షేమ సంఘం కృష్ణా జిల్లా నాయకులు శనివారం ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ ఆర్టీసీ సమస్యలు తమ దృష్టిలో ఉన్నాయని, గతంలో ఉన్న కాకినాడ బస్సు సర్వీసును పునరుద్ధరించేందుకు గట్టిగా ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు శేకుబోయిన సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ అమలాపురం బస్సు బంటుమిల్లి, నరసాపురం మీదుగా ప్రయాణికులకు ఎంతో సౌకర్యవంతంగా ఉండేదని, ఉద్యోగులకు అనుకూల బస్సులను నిలిపివేశారని తెలిపారు. చైర్మన్ సానుకూలంగా స్పందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జోగి శివ, నరిశెట్టి రత్తయ్య, నిక్కు రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా యూనివర్సిటీలో జాతీయ క్రీడా,తెలుగు భాషా దినోత్సవ వేడుకలు



మచిలీపట్నం శ్రీవార్త న్యూస్: వెటరన్ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని జాతీయ క్రీడా దినోత్సవంగా, గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా కృష్ణా యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య కె. రాంజీ మాట్లాడుతూ ధ్యాన్ చంద్ చరిత్ర హాకీ ప్రపంచంలో సువర్ణ అధ్యాయమని, ఆయన దాదాపు 1000 గోల్స్ సాధించారని, గిడుగు రామ్మూర్తి తెలుగు వచనాన్ని వాడుక భాషగా మార్చారన్నారు. రెక్టార్ ఆచార్య ఎం.వి. బసవేశ్వరరావు మాట్లాడుతూ ధ్యాన్ చంద్ జీవితం శిఖర స్థాయిదని, గిడుగు అంటేనే తెలుగు చిచ్చరపిడుగని అన్నారు. గత 4-5 రోజులుగా జరిగిన క్రీడా, సాంస్కృతిక పోటీల విజేతలకు జ్ఞాపికలు అందజేశారు. డా. పి. గోపి, ఆర్. దుర్గాప్రసాద్ సమన్వయంలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ ఆచార్య ఎం. కోటేశ్వరరావు,డా. ఎం. బాబు రెడ్డి, డా. పి. రాంబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రెడ్క్రాస్ సేవలను మరింత విస్తృతం చేయాలి ...

### కలెక్టర్ డీకే బాలాజీ



మచిలీపట్నం శ్రీవార్త న్యూస్: రెడ్క్రాస్ సేవలను విస్తృతం చేసి ప్రజలకు మరింత చేరువ చేయాలని కలెక్టర్, రెడ్క్రాస్ జిల్లా అధ్యక్షుడు డీకే బాలాజీ అన్నారు. శనివారం కలెక్టరేట్ పీజీఆర్ఎస్ హాల్లో రెడ్క్రాస్ వార్షిక సర్వసభ్య సమావేశంలో ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు.జిల్లాలోని అన్ని కళాశాలల్లో యూత్ రెడ్క్రాస్, ఉన్నత పాఠశాలల్లో జూనియర్ రెడ్క్రాస్ ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, మచిలీపట్నం, ఉయ్యూరు, గుడివాడల్లో పీఈటీలకు సీపీఆర్, ప్రథమ చికిత్సపై మూడు వర్క్షాప్లు నిర్వహిస్తామన్నారు. గోల్డెన్ అవర్లో సరైన సీపీఆర్ ప్రాణాలను కాపాడుతుందన్నారు.





మచిలీపట్నం డీఎంహెచ్వో కార్యాలయం పక్కన, చల్లపల్లి సబ్ బ్రాంచ్కు భూమి కేటాయింపు, బ్లడ్ బ్యాంక్ పరికరాలను ఎన్హెచ్పీసీ సీఎస్ఆర్ నిధులతో సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటామని, అన్ని మండలాల్లో రక్తదాన శిబిరాల షెడ్యూల్ విడుదల చేస్తామని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో ఇన్ఛార్జ్ డీఆర్వో ఎస్. పోతురాజు, రెడ్క్రాస్ చైర్మన్ డీఆర్కే ప్రసాద్, కార్యదర్శి శంకర్నాథ్ భవిరి, డీఈవో యూవీ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ తెలుగు భాషా దినోత్సవ శుభాకాంక్షలు








కోడూరు శ్రీవార్త న్యూస్: తెలుగు తల్లి విగ్రహం వద్ద కీర్తి శేషులు గిడుగు వెంకటరామ్మూర్తి గారికి, మండలి వెంకటకృష్ణారావు గారికి నివాళులర్పించిన లయన్స్ క్లబ్ సభ్యులు తెలుగు భాషా దినోత్సవం పురస్కరించుకుని లయన్స్ క్లబ్ కోడూరు దివిసీమ ఆధ్వర్యంలో ఉల్లిపాలెం లో గల దేశంలోనే అతిపెద్దైన తెలుగు తల్లి విగ్రహం వద్ద గిడుగు రామ్మూర్తి గారి జయంతిని ఘనంగా నిర్వహించారు దివిసీమ గాంధీ, మాజీ మంత్రివర్యులు మండలి వెంకటకృష్ణారావు గారి శత జయంతి ఉత్సవాల సందర్భంగా గిడుగురామ్మూర్తి గారు, మండలి వెంకటకృష్ణారావు గారి చిత్రపటాలకు లయన్స్ క్లబ్అధ్యక్షులు, సభ్యులు ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు పూతబోయిన సీతారత్న సాయిబాబు మాట్లాడుతూ గిడుగు రామ్మూర్తిగారి జయంతిని తెలుగు భాషా దినోత్సవం గా నిర్వహించడం జరుగుతుందని తెలుగు భాష అభ్యున్నతి కోసం గిడుగు రామ్మూర్తి గారు ఎన్నో కార్యక్రమాలను చేపట్టారని అదే బాటలో దివి సీమ గాంధీ మాజీ మంత్రివర్యులు మండలి వెంకటకృష్ణారావు గారు కూడా తెలుగు భాషాభివృద్ధి కోసం విశేషంగా కృషి చేశారని తెలుగు భాషా దినోత్సవ సందర్భంగా తెలుగు భాష రథసారధుల చిత్రపటాలకు నివాళులర్పించినట్లు తెలిపారు సంవత్సరము నాటి కార్యక్రమం

## గ్రామ చిత్రపటంతో రైతులకు అవగాహన



ఘంటసాల, శ్రీవార్త న్యూస్: గ్రామీణ అవగాహన కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా ఘంటసాల మండలం ఘంటసాల తాడేపల్లి గ్రామాలలో నివాసం ఉంటూ రైతులు వ్యవసాయ రంగంలో చేపడుతున్న సాగు పద్ధతులపై అవగాహన కల్పించుకుంటూ వ్యవసాయంలో వస్తున్న సాంకేతిక మార్పులు, లాభసాటి వ్యవసాయం తదుపరి అంశాలను వివరిస్తున్నారు. పంట పొలాలకు వెళ్లి రైతులతో మాట్లాడి వ్యవసాయంపై తమకు తెలియని విషయాలను తెలుసుకోవటంతోపాటు తమకు తెలిసిన విషయాలపై రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. శ్రీ బాల పార్వతీ సమేత జలదీశ్వర స్వామి ఆలయ పరిసరాలలో తాడేపల్లి గ్రామంలో రంగవల్లులతో గ్రామ స్వరూపాన్ని, గ్రామాలలో ఎక్కువ విస్తీర్ణం లో సాగు చేసే పంటలు, స్థాపించబడిన సంస్థలు, గ్రామము వ్యవసాయ భూముల విస్తరణ, గ్రామ పటం, సీజనల్ క్యాలెండర్, మోబిలిటీ మ్యాప్, టైమ్ ట్రెండ్ ఇలా గ్రామం గురించి వివిధ అంశాలను రంగవల్లులతో అందంగా చిత్రీకరించి రైతులకు వివరించారు.విద్యార్థినులకు అభినందనలు తెలియచేస్తూ గ్రామంలో రైతులు చేపట్టే సేద్య పద్ధతులను నేరుగా తెలుసుకోవాలని, పరిశోధనలో వెలువడినటువంటి సాంకేతిక సమాచారాన్ని రైతులకు అందచేయాలని కె.వి.కె సమన్వయకర్త డా సుధారాణి సూచించారు. కెవికె శాస్త్రవేత్తలు రేవతి, వెంకటలక్ష్మి, ఘంటసాల తాడేపల్లి గ్రామాలలో అభ్యుదయ రైతులు బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

## రెడ్క్రాస్ సేవలను మరింత విస్తృతం చేయాలి ...

### కలెక్టర్ డీకే బాలాజీ



మచిలీపట్నం శ్రీవార్త న్యూస్ : రెడ్క్రాస్ సేవలను విస్తృతం చేసి ప్రజలకు మరింత చేరువ చేయాలని కలెక్టర్, రెడ్క్రాస్ జిల్లా అధ్యక్షుడు డీకే బాలాజీ అన్నారు. శనివారం కలెక్టరేట్ పీజీఆర్ఎస్ హాల్లో రెడ్క్రాస్ వార్షిక సర్వసభ్య సమావేశంలో ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు.జిల్లాలోని అన్ని కళాశాలల్లో యూత్ రెడ్క్రాస్, ఉన్నత పాఠశాలల్లో జూనియర్ రెడ్క్రాస్ ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, మచిలీపట్నం, ఉయ్యూరు, గుడివాడల్లో పీఈటీలకు సీపీఆర్, ప్రథమ చికిత్సపై మూడు వర్క్షాప్లు నిర్వహిస్తామన్నారు. గోల్డెన్ అవర్లో సరైన సీపీఆర్ ప్రాణాలను కాపాడుతుందన్నారు. మచిలీపట్నం డీఎంహెచ్వో కార్యాలయం పక్కన, చల్లపల్లి సబ్ బ్రాంచ్కు భూమి కేటాయింపు, బ్లడ్ బ్యాంక్ పరికరాలను ఎన్హెచ్పీసీ సీఎస్ఆర్ నిధులతో సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటామని, అన్ని మండలాల్లో రక్తదాన శిబిరాల షెడ్యూల్ విడుదల చేస్తామని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో ఇన్ఛార్జ్ డీఆర్వో ఎస్. పోతురాజు, రెడ్క్రాస్ చైర్మన్ డీఆర్కే ప్రసాద్, కార్యదర్శి శంకర్నాథ్ భవిరి, డీఈవో యూవీ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



Pulisher,Owner and Editor kureti satish, printed by Teja cards and stationery ground floor 26-25-2durgi vari veedhi,opp Inox theater Gandhi nagar Vijayawada ,Andra Pradesh 520003.PRGS Nembar: APTEL/26/A4813, Editor: kureti satish,cell number:9866640784,H. No:21-651a,near Suvarna Kalyana mandapam,parasupeta machilipatnam Krishna Distric, Andra Pradesh.521001